



# విజయభాను

45 వ వార్షికోత్సవం విజయభాను

విశాఖపట్నం, శుక్రవారం 25-02-2022 | VIJAYABHANU DAILY ★ VISAKHAPATNAM | సంపుటి : 45 సంచిక : 134 పేజీలు : 08 వెల : 1 రూపాయి



## శ్రీవారి సన్నిధిలో
# సామాన్య భక్తులకే అందలం

**ధనవంతుల ప్రయోజనాలు పరిరక్షించే కుట్రతోనే ఈ ఆరోపణలు**

- దేవుణ్ణి కూడా రాజకీయాలతో ముడిపెట్టి రాక్షసానందం పొందుతున్నారు.
- సామాన్య భక్తులకు కేటాయించే ఆర్జిత సేవా టికెట్ల ధరలు పెంచుతున్నట్లు చెప్పామా?
- రాజకీయ ప్రయోజనాల కోసం చేస్తున్న అవాస్తవ ప్రచారాన్ని భక్తులు నమ్మరు
- శ్రీవాణి ద్వారా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మత్స్యకార ప్రాంతాల్లో హిందూ ధర్మ ప్రచార కార్యక్రమాలు
- శ్రీవారి వైభవాన్ని వ్యాప్తి చేసేందుకు భక్తులతో శ్రీ వేంకటేశ్వర నామకోటి రాయించేందుకు ఏర్పాట్లు
- సీఎం జగన్ ఆదేశంతో దేశవ్యాప్తంగా గుడికో గోమాత కార్యక్రమం ప్రారంభించాము.



టిటిడి చైర్మన్ వైవి.సుబ్బారెడ్డి



విశాఖపట్నం రుషికొండలో నిర్మాణం పూర్తయిన శ్రీవేంకటేశ్వరస్వామి వారి ఆలయం


తిరుమల / తిరుపతి (విజయభాను న్యూస్) : తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామివారి సేవా టికెట్ల జారీలో విఐపిల ఒత్తిడి తగ్గించి సామాన్య భక్తులకు సేవా టికెట్లు మరిన్ని అందుబాటులోకి తేవాలనే సదుద్దేశంతో పాలకమండలి సమావేశంలో జరిపిన చర్చను వక్రీకరించి కొంతమంది తమ రాజకీయ ప్రయోజనాలకు వాడుకుంటుండటం దౌర్భాగ్యమని టీటీడీ ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి చెప్పారు. ఈ మేరకు గురువారం ఆయన ఒకప్రకటన విడుదల చేశారు. పాలక మండలి సమావేశాల్లో తీసుకునే నిర్ణయాలు పారదర్శకంగా ఉండాలనే అభిప్రాయం తోనే ఎస్వీబీసీ లో లైవ్ ఇస్తున్నామని ఆయన తెలిపారు. నాలుగు గోడల మధ్య కూర్చుని రహస్యంగా తాము ఈ అంశం చర్చించలేదని ఆయన స్పష్టంచేశారు. ఈ చర్చ ప్రారంభంలోనే సామాన్య భక్తులకు కేటాయించే సేవా టికెట్ల ధరలు పెంచడం లేదని తాను స్పష్టంగా చెప్పిన మాటలు విమర్శకుల చెవులకు వినిపించక పోవడం తమ తప్పుకాదని సుబ్బారెడ్డి అన్నారు. సమావేశం అనంతరం నిర్వహించిన మీడియా సమావేశంలో కూడా తాను ఈ విషయం చాలా సూటిగా, స్పష్టంగా ఒకటికి రెండుసార్లు చెప్పిన వీడియో రాజకీయ ఆరోపణలు చేసే వారి కళ్ళకు కనిపించక పోవడం పాలక మండలి తప్పు కాదన్నారు.

సామాన్య భక్తులకు కేటాయించే టికెట్ల ధరలు పెంచుతున్నామని, పెంచేశామని తప్పుడు ప్రచారాలు చేసి భక్తుల్లో ఆందోళన రేపే ప్రయత్నాలను శ్రీ వేంకటేశ్వర స్వామి వారు సఫలం కానివ్వరనే విషయం వారు గుర్తించాలని సుబ్బారెడ్డి హితవుపలికారు. దేవుణ్ణి కూడా రాజకీయాల్లోకి లాగి రాక్షసానందం పొందాలని ప్రయత్నం చేసే కుట్ర దారులకు స్వామివారే తగిన శిక్ష విధిస్తారన్నారు. ఇప్పటికే

తరువాయి 7లో..

ఉక్రెయిన్‌లో ప్రమాదం అంచున భారత పౌరులు..

## మోదీ సర్కార్ అలర్ట్



కీవ్: ఉక్రెయిన్‌లో భీకర యుద్ధం కొనసాగుతోంది. రష్యా సైనిక దళాలు ఉక్రెయిన్‌పై బాంబులు, మిస్సెల్స్‌తో దాడిని కొనసాగిస్తున్నాయి. ఈ దాడిలో ఇప్పటికే ఏడుగురు ఉక్రెయిన్ పౌరులు మృతి చెందగా మరో 9 మంది తీవ్రంగా గాయపడినట్టు తెలుస్తోంది. కాగా, ఉక్రెయిన్‌లో ఉద్రిక్తతల నేపథ్యంలో అక్కడ ఉన్న భారత పౌరులకు, విద్యార్థులకు ఎంబసీ కీలక సూచనలు అందించింది. దాడులు కొనసాగుతున్న కారణంగా ఉక్రెయిన్ నుంచి అన్ని విమానాలు రద్దయ్యాయి. ప్రత్యేక విమానాలు సైతం రద్దు చేయబడినట్టు ఎంబసీ పేర్కొంది. ఈ నేపథ్యంలో భారతీయులను తరలించేందుకు తాము ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషిస్తున్నట్టు తెలిపింది. ప్రజల తరలింపునకు సంబంధించి ప్రణాళిక సిద్ధం కాగానే భారత ఎంబసీ సమాచారం అందిస్తుందని వెల్లడించింది. ఈ క్రమంలోనే భారతీయులు వారి పాస్‌పోర్ట్, ఇతర అత్యవసర పత్రాలను

తరువాయి 2లో..

## సహకార బ్యాంకులను
# కాపాడుకోవాలి

### వ్యవసాయశాఖపై సీఎం సమీక్ష



తాడేపల్లి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తాడేపల్లిలోని తన క్యాంపు కార్యాలయంలో వ్యవసాయ మార్కెటింగ్, సహకార శాఖపై గురువారం సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో జిల్లా కేంద్ర సహకార బ్యాంకుల పనితీరు, వాటి బ్రాంచ్‌లు, ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల పనితీరును సీఎం సమీక్షిం చారు. సహకార బ్యాంకుల బలోపేతంపై ఇప్పటివరకూ తీసుకున్న చర్యలను అధికారులు వివరించారు. డీసీసీబీలు, సొసైటీలు బలోపేతం, కంప్యూటరైజేషన్, పారదర్శక విధానాలు, ఆర్బీకేలతో అనుసంధానం తదితర అంశాలపై కీలక చర్చ జరిపారు.

ఈ సందర్భంగా మాట్లాడూతూ సహకార బ్యాంకులు మన బ్యాంకులు, వాటిని మనం కాపాడుకోవాలి తక్కువ వడ్డీలకు రుణాలు వస్తాయి, దీనివల్ల ప్రజలకు, రైతులకు మేలు జరుగుతుంది. తక్కువ వడ్డీకి ఇవ్వడానికి ఎంత వెసులుబాటు ఉంటుందో అంత తక్కువ వడ్డీకి రుణాలు ఇవ్వండి. బ్యాకింగ్ రంగంలో పోటీని ఎదుర్కొనేలా డీసీసీబీలు, సొసైటీలు ఉండాలి, ఈ పోటీని తట్టుకునేందుకు ఆకర్షణీయమైన వడ్డీరేట్లతో రుణాలు

తరువాయి 2లో..

## ఏపీపీఎస్సీ ఛైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన గౌతమ్ సవాంగ్



విజయవాడ: ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (ఏపీపీఎస్సీ) ఛైర్మన్‌గా సీనియర్ ఐపీఎస్ అధికారి దామోదర్ గౌతమ్ సవాంగ్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. విజయవాడ బందర్‌రోడ్డులోని ఏపీపీఎస్సీ కార్యాలయంలో గౌతమ్ సవాంగ్ బాధ్యతలు చేపట్టారు. అనంతరం ఆయన ప్రత్యేక పూజలు చేసి, వేద పండితుల ఆశీర్వాదం తీసుకున్నారు.
ఈ సందర్భంగా ఉద్యోగులు, సిబ్బంది గౌతమ్ సవాంగ్‌కు అభినందనలు తెలిపారు.




# విధ్వంసానికి సీఎం జగన్ ఓ ట్రేడ్ మార్క్

### తెదేపా ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్



-రాష్ట్రంలో అన్ని రంగాలపైనా జగన్ గ్యాంగుల దాడి
- ఏ ఒక్కరూ ప్రశాంతంగా వుండటం జగన్‌కి ఇష్టంలేదు
- కక్షతోనే సినీ పరిశ్రమని ఇబ్బంది పెడుతున్నాడు
- నా తల్లిని కించపర్చావు -నీ కుటుంబాన్ని మేం కించపర్చలేమా? అది మా సంస్కృతి కాదు
-పోలీసులపై వైసీపీ నేతలు దాడులు చేస్తే నో పోలీస్
- చెత్తమీద పన్నేసిన చెత్తగాళ్లంటే అయ్యన్నపాత్రుడిపై కేసా?
- నాపై తప్పుడు రాతలు రాసిన పత్రిక యజమాని పై న్యాయపోరాటం ఆగదు
-విశాఖ పర్యటనలో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్

వార్త 2లో

# ఆరోగ్య సేవలపై డిప్యూటీ సీఎం సంతృప్తి

## - నరసన్నపేట ప్రభుత్వ ఆసుపత్రి ఆకస్మిక తనిఖీ

## - నూతన ఆసుపత్రి భవనాన్ని త్వరితగతిన పూర్తి చేయాలి



నరసన్నపేట (విజయభాను న్యూస్): ప్రభుత్వాసుపత్రిలో రోగులకు అందుతున్న వైద్యసేవలు పట్ల డిప్యూటీ సీఎం ధర్మాన కృష్ణదాస్ సంతృప్తిని వ్యక్తం చేశారు. నరసన్నపేట ప్రభుత్వ ఆసుపత్రిలో గురువారం సాయంత్రం ఆకస్మిక తనిఖీ నిర్వహించిన ఆయన వైద్య సేవలు అందుతున్న తీరుపై రోగులను అడిగి తెలుసుకున్నారు. రికార్డులను, హాజరు పట్టీలను పరిశీలించారు. పూర్తిస్థాయిలో వైద్యులు, ఇతర సిబ్బంది అందుబాటులో ఉండటం పట్ల ఆసుపత్రి సూపరింటెండెంట్ ను అభినందించారు. రోగులకు అందిస్తున్న మంచినీరు, భోజనం నాణ్యతను స్వయంగా పరిశీలించి కొన్ని సూచనలు చేశారు. ఆసుపత్రి ఎదురుగా వంద పడకలతో నిర్మిస్తున్న నూతన భవనాన్ని శరవేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. కొత్తగా అవసరమయ్యే సూపర్ స్పెషాలిటీ సేవలపై సమాచారం అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం వైద్యానికి, విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని వివరించారు. ఆరోగ్యశ్రీ పేరుతో దాదాపు 3వేల పైచిలుకు వ్యాధులకు వైద్య సేవలు అందిస్తున్న ఘనత దేశంలో ఒక్క ఆంధ్రప్రదేశ్ కే ఉందన్నారు. రాష్ట్రంలో ఆరోగ్యశ్రీ, 104, 108 వైద్య సేవలు మిగిలిన రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచాయన్నారు. పార్లమెంట్ నియోజకవర్గానికి ఒక సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మించేందుకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నిర్ణయించి రానున్న రెండేళ్లలో వాటిని పూర్తి చేసేందుకు పక్కా ప్రణాళికతో ముందుకు వెళుతున్నారని అన్నారు. మంత్రి వెంట ఎంపిపి ఆరంగి మురళీధర్, నరసన్నపేట సర్పంచ్ బురెళ్ళ శంకర్, సుడా కార్పొరేషన్ ప్రతినిధి కోరాడ చంద్రభూషణ్ గుప్త, పొందర, కూరాకుల కార్పొరేషన్ చైర్పర్సన్ ప్రతినిధి రాజాపు అప్పన్న, ఏఎంసీ చైర్మన్ పి. దాలి నాయుడు, ఆసుపత్రి సూపరింటెండెంట్ నాగేశ్వరరావు తదితరులున్నారు.

మొదటి పేజీ తరువాయి

# సహకార బ్యాంకులను కాపాడుకోవాలి

ఇవ్వండి. నాణ్యమైన రుణసదుపాయం ఉంటే బ్యాంకులు బాగా వృద్ధిచెందుతాయి. మంచి ఎస్ఓపీలను పాటించేలా చూడాలి, డీసీసీబీలు లాభాల బాట పట్టేలా చూడాలన్న డీసీసీబీలు పటిష్టంగా ఉంటే.. రైతులు మేలు పొందుతారన్న బంగారంపై రుణాలు ఇచ్చి మిగిలిన బ్యాంకులు వ్యాపారపరంగా లబ్ధి పొందుతున్నాయి. రుణాలపై కచ్చితమైన భద్రత ఉన్నందున వాటికి మేలు చేకూరుతోంది. ఇలాంటి అవకాశాలను సహకార బ్యాంకులు కూడా సద్వినియోగం చేసుకోవాలి, వాణిజ్య బ్యాంకులు, ఇతర బ్యాంకుల కన్నా తక్కువ వడ్డీకే బంగారంపై రుణాలు ఇవ్వడం ద్వారా ఖాతాదారులను తమవైపుకు తిప్పుకోవచ్చు తద్వారా అటు ఖాతాదారులకు, ఇటు సహకార బ్యాంకులకు మేలు జరుగుతుంది. వ్యవసాయ రంగంలో ఆర్బీకేల్లాంటి విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చాం. కేంద్ర సహకార బ్యాంకులు ఈ రంగంలో కీలక పాత్ర పోషిస్తాయి. అందుకనే వాటిని బలోపేతం చేయాల్సిన అవసరం ఉంది. రుణాల మంజూరులో ఎక్కడా రాజీ ఉండకూడదు, రాజకీయాలకు చోటు ఉండకూడదు. అవినీతికి, సిఫార్సులకు తావులేకుండా కేంద్ర సహకార బ్యాంకులు కార్యకలాపాలు సాగాలి నిబంధనలు పాటిస్తున్నారా? లేదా? అన్నది చాలా ముఖ్యం పాలనలో సమర్థతతో పాటు, అవినీతి లేకుండా ఉంటేనే, నాణ్యమైన సేవలు అందితేనే ప్రజలకు మేలు జరుగుతుంది. లేదంటే.. ప్రజలకు నష్టం వాటిల్లుతుంది. సహకార బ్యాంకుల్లో ఖాతాదారులకు విశ్వాసం కలిగించే చర్యలు తీసుకోవాలి, ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల (పీఏసీఎస్)బ్యాంకింగ్ కార్యకలాపాలు ఆర్బీకేల ద్వారా సాగాలి ఆమేరకు పీఏసీఎస్‌లను మ్యాపింగ్‌చేసి... వాటి కింద వచ్చే ఆర్బీకేలను నిర్ణయించాలి ఆర్బీకేల్లో బ్యాంకింగ్ కార్యకలాపాలను పీఏసీఎస్‌లతో అనుసంధానం చేయాలి, ఇప్పటికే ఆర్బీకేల్లో బ్యాంకింగ్ కరస్పాండెంట్లు ఉన్నారు వీరు రైతులకు, బ్యాంకులకు మధ్య అనుసంధాన కర్తగా వ్యవహరించాలి అంతిమంగా, ఆర్బీకేలు, ఆర్బీకేల్లోని బ్యాంకింగ్ కరస్పాండెంట్లు రైతులకు, బ్యాంకులకు మధ్య ప్రతినిధులుగా వ్యవహరిస్తారు. ఈ వ్యవస్థ ఎలా ఉండాలన్న దానిపై అధికారులు బ్యాంకింగ్ నిపుణులతో మాట్లాడి ఒక విధానాన్ని రూపొందించాలన్న జిల్లాకేంద్ర సహకార బ్యాంకులు, సొసైటీల్లో చక్కటి యాజమాన్య విధానాలను తీసుకురావాలి అంతిమంగా ప్రతి ఎకరా సాగుచేస్తున్న ప్రతిరైతుకూ మేలు జరగాలి ఈ లక్ష్యం దిశగా సొసైటీలను నడిపించాలి, ప్రతిపాదనలను మరింత మెరుగ్గా తయారుచేసి తనకు నివేదించాలన్న సీఎం వ్యవసాయ సలహామండళ్ల సమావేశాల్లో బ్యాకింగ్ రంగంపై రైతులనుంచి వచ్చే ఫిర్యాదులు, సలహాలు, సూచనలు కూడా స్వీకరించి దానిపై తగిన విధంగా చర్యలు తీసుకోవాలన్న సీఎం ఆర్బీకేల్లో ఉన్న కియోస్క్‌లను సమర్థవంతంగా వాడుకోవాలన్న సీఎం బ్యాంకింగ్ కార్యకలాపాల్లో కూడా కియోస్క్‌లను సద్వినియోగం చేసుకోవాలన్న ైతులకు సంబంధించి డాక్యుమెంట్లను కియోస్క్‌ల ద్వారా అప్‌లోడ్ చేసే సదుపాయంకూడా ఉండాలన్న సీఎం

ఈ సమీక్షా సమావేశంలో వ్యవసాయశాఖ మంత్రి కురసాల కన్నబాబు, ఏపీ అగ్రికల్చర్ మిషన్ వైస్ ఛైర్మన్ ఎంవీఎస్ నాగిరెడ్డి, సీఎస్ డాక్టర్ సమీర్ శర్మ, వ్యవసాయశాఖ స్పెషల్ సీఎస్ పూనం మాలకొండయ్య, మార్కెటింగ్ శాఖ ముఖ్య కార్యదర్శి వై మధుసూధన్ రెడ్డి, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

### ఉక్రెయిన్‌లో ప్రమాదం అంచున భారత పౌరులు.. మోదీ సర్కార్ అలర్ట్

ఎల్లప్పుడు తమ వద్దే భద్రపరుచుకోవాలని సూచించింది. భారత పౌరులు ఎంబీసీకి సంబంధించిన వెబ్‌సైట్, ఫేస్‌బుక్, ట్విట్టర్, ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్టులను ఫాలో అవుతూ ఉండాలని పేర్కొంది. ఇతర వివరాల కోసం ఫోన్ నెంబర్లకు కాల్ చేయవచ్చని తెలిపింది. కాగా, అంతకు ముందు భారత పౌరులు ఎక్కడ ఉన్నా సురక్షితంగా ఉండాలని కోరింది. ఇళ్లు, హాస్టల్స్‌ను వీడి బయటకు రావద్దని హెచ్చరించింది.

# విధ్వంసానికి సీఎం జగన్ ఓ ట్రేడ్ మార్క్

విశాఖపట్నం (విజయభాను న్యూస్): విధ్వంసానికి జగన్‌రెడ్డి ఓ ట్రేడ్ మార్క్‌లాంటోడని, ఆంధ్రప్రదేశ్‌లో ఎవ్వరూ చల్లగా వుండకూడదనే లక్ష్యంతో పరిపాలన సాగిస్తున్నారని, అన్నివ్యవస్థలపైనా జగన్ దాడులు చేశారని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ తీవ్ర ఆరోపణలు చేశారు. ఓ దినపత్రిక తనపై రాసిన తప్పుడు కథనాలపై పరువునష్టం దావా వేసిన నారా లోకేష్ కేసు విచారణ ప్రారంభం కావడంతో గురువారం విశాఖ కోర్టుకి వచ్చారు. కేసు 28వ తేదీకి వాయిదా పడగా, కోర్టు బయట తనను కలిసిన మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. జగన్ ముఖ్యమంత్రి అయ్యాక పరిశ్రమలపైనా, ప్రజలపైనా, డాక్టర్ సుధాకర్, డాక్టర్ అనితారాణి లాంటి వందల మందిపై దాడి చేశారని, ఇప్పుడు సినిమా పరిశ్రమపై దాడి చేస్తున్నారని చెప్పారు. జగన్ దాడులకు ఓ ట్రేడ్ మార్క్, విధ్వంసకర పరిపాలన చూసి విశాఖకి రావాల్సిన అదానీ డేటా సెంటర్ ముంబైకి తరలిపోయిందన్నారు. దీనిపై

ఇక్కడ తిరిగే విజయసాయిరెడ్డిని మీడియా ప్రతినిధులు నిలదీయాలని సూచించారు. ఒక్క కొత్త భవనం కట్టడం చేతకాక టిడిపి ప్రభుత్వం కట్టిన భవనాల్లో వుంటూ , కొత్తగా మూడు రాజధానులు కడతామని డప్పు కొట్టుకుంటున్నారని ఎద్దేవ చేశారు. ఐటీ అభివృద్ధి కోసం మేము మిలినీయం టవర్స్ కట్టిస్తే, అది కూడా ఖాళీ చేయించడమేనా విశాఖలో చేసిన అభివృద్ధి అని ప్రశ్నించారు. అయ్యన్నపాత్రుడు గారు ఏమన్నారని ఆయనని అరెస్టు చేయడానికి వేలాది మంది పోలీసులతో దిగారని లోకేష్ ప్రశ్నించారు. చేతగాని పాలన చేస్తున్న వారిని యూజ్‌లెస్ ఫెలో/ వేస్ట్ ఫెలో అనడం బూతా? నేరమా? అని నిలదీశారు. వైసీపీ మంత్రులు, ఎమ్మెల్యేలు పోలీసుల్ని కించపరుస్తూ దాడులు చేస్తుంటే పోలీసులు స్పందించడంలేదు ఎందుకని నిలదీశారు. వైసీపీకి ఓ ఐపీసీ సెక్షనా? టిడిపి మరో ఐపీసీ సెక్షనా? అమలు చేస్తున్నారా అని ప్రశ్నించారు. 2019 ఎన్నికలు అయ్యేవరకూ ఒక్క కేసూలేని నాపై 11 కేసులు బనాయించారని, అటెంప్ట్ మర్డర్ కేసు పెట్టారని అయినా భయపడే ప్రసక్తే లేదన్నారు. దేశాన్ని దోచి జగన్‌లా జైలుకెళ్లలేదని, ప్రజల కోసం పోరాడుతుంటే కేసులు పెడుతున్నారని అయినా తగ్గేదేలేదన్నారు. వైసీపీ గెలిచిన నుంచి రాష్ట్రంలో యుద్ధవాతావరణం నెలకొందన్నారు. ఏపీలో నిజమైన టెర్రరిస్టులు, రౌడీలు వైసీపీ వారేనన్నారు. శాసన సభ సాక్షిగా నా తల్లిని దూషించారని, జగన్ ప్రోద్బలంతోనే ఇది జరిగిందని...జగన్‌రెడ్డి తల్లి, చెల్లి, భార్య, పిల్లల్ని గురించి మేము మాట్లాడగలము..మాకు నోరుంది...కానీ మాది ఆ సంస్కృతి కాదని లోకేష్ స్పష్టం చేశారు. నా తల్లి ఎంత బాధపడింతో చూశానని, ఒక కొడుకుగా నా తల్లి ఆవేదనకి బదులు తీర్చుకునే తీరుతానన్నారు. నా తల్లిని కించపర్చిన ఏ ఒక్కడినీ వదిలిపెట్టనని శపథం చేశారు. విశాఖపట్టణంలో స్టేడియంని తాకట్టు పెట్టి జగన్ దుబారా ఖర్చులు చేస్తున్నాడని, ఇది ఇలాగే కొనసాగితే మనం నిల్చున్న రోడ్డు, రోడ్డు పక్క చెట్లూ తాకట్టు పెట్టేస్తాడన్నారు. చెత్తమీద పన్ను వేసిన వాడిని చెత్తనాకొడుకు అంటే తప్పేంటి? అని ఎదురు ప్రశ్నించారు. పంచాయతీ రాజ్ శాఖా మంత్రిగా రెండున్నరేళ్లు పనిచేసి వివిధరంగాలలో సాధించిన ప్రగతికి 52 అవార్డులు తీసుకొచ్చానని లోకేష్ తెలిపారు. మంత్రిగా చెత్త నుంచి సంపద ఎలా సృష్టించాలో చూశాను గానీ, చెత్త మీద పన్ను వేయాలనే ఐడియా నాకు రాలేదని వ్యంగ్యంగా జగన్ రెడ్డికి చురకలంటించారు. ఎన్టీఆర్ పేరుతో జిల్లా పెట్టారు కదా జగన్ అని మీడియా ప్రతినిధులు ప్రశ్నకి ..ఎన్టీఆర్ అంటే ప్రేమ వుంటే ఆయన విగ్రహాల్ని ధ్వంసం చేయరని, అన్న క్యాంటీన్లను మూసేయరని, ఎన్టీఆర్ పేరుతో నడిచే సంక్షేమ పథకాలు ఆపేయరని సమాధానం ఇచ్చారు.

# వార్డు అభివృద్ధే ధ్యేయం

- ఇప్పటికే పలు సమస్యలకు పరిష్కారం
- రూ.16.45 లక్షలతో యూజీడీ పనులకు శంకుస్థాపన
- కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్



విశాఖపట్నం(విజయభాను న్యూస్) : వార్డు సమస్యలు పరిష్కారం తో పాటు, అభివృద్ధి పథంలో నడిపించడమే ధ్యేయంగా పని చేస్తానని జీవీఎంసీ 22వ వార్డు పీతల మూర్తి యాదవ్ చెప్పారు. వార్డులోని న్యూరేసపువానిపాలెంలో గురువారం రూ.16.45 లక్షలతో భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా పీతల మూర్తి యాదవ్ మాట్లాడుతూ న్యూ రేసపువానిపాలెం, సిద్ధార్థ నగర్ రోడ్ లో అండర్ డ్రైనేజీ నిర్మాణానికి ఈ పనులు ప్రారంభించమన్నారు. ఇక్కడ భూగర్భ డ్రైనేజి వ్యవస్థ లేకపోవడం స్థానికులు సమస్యలు ఎదుర్కొంటున్నారన్నారు. వారి సమస్యలు పరిష్కరించాలని అండర్ డ్రైనేజి పనులు చేపట్టామన్నారు. అలాగే వార్డులో ఇప్పటికే పలు సమస్యలను పరిష్కరించామన్నారు. రోడ్డు మరమ్మతులు, నూతన విద్యుత్ పోల్స్ , విద్యుత్ దీపాలు ఏర్పాటు చేశామన్నారు. వార్డులో మరెన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడానికి ప్రతిపాదనలు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో సివిల్ వర్క్స్ ఏఈ జాన్సన్ విల్సన్, జీవీఎంసీ అధికారులు రామకృష్ణ, ప్రసాద్, మాధవ్, జగన్, సతీష్, బంగార్రాజు, సూరిబాబు, జనసేన నాయకులు ధనలక్ష్మి, శేఖర్, శ్రీను, గుణ, లక్ష్మీ, దుర్గారావు, పెసల శ్రీను, రవి పాల్గొన్నారు.

## వేద పాఠశాల విద్యార్థులకు వస్త్రాలు పుస్తకాలు వితరణ



సింహాచలం : దేవస్థానానికి చెందిన వేదపాఠశాలలో విద్యార్థులకు వస్త్రాలు పుస్తకాలు వితరణ జరిగింది. గురువారం ఉదయం వరహలక్ష్మి నృసింహ స్వామి వారి దేవస్థానం వేద ఆగమ పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో నగరానికి చెందిన పర్యావరణ శాస్త్రవేత్త డాక్టర్ జైభరత్ రెడ్డి విద్యార్థులకు వేద పుస్తకాలు, వస్త్రాలు అందజేశారు.ప్రతి ఏటా విద్యార్థులకు అందజేయనున్నట్లు భరత్ రెడ్డి తెలిపారు.

## గిరిజన సమస్యలపై కరపత్రం విడుదల

వి మాడుగుల విజయభాను న్యూస్ : నాన్ షెడ్యూల్ గిరిజన ప్రాంతాలను 5వ షెడ్యూల్లో కలపాలని డిమాండ్ చేస్తూ బుధవారం గిరిజన నాయకులు ఒక కరపత్రాన్ని విడుదల చేశారు నాన్ షెడ్యూల్డ్ ఏరియా గిరిజన సంఘం ప్రధాన కార్యదర్శి యిరట నరసింహమూర్తి ఆధ్వర్యంలో మాడుగుల గదబూరు గ్రామంలో ఈ కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ షెడ్యూల్డ్ ఏరియా, నాన్ షెడ్యూల్ ఏరియా అని రెండు భాగాలుగా గిరిజన గ్రామాలను విభజించడం వలన నాన్ షెడ్యూల్ లో ఉన్న గిరిజనులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని దీన్ని తామంతా ప్రతిఘటిస్తూ ఉన్నామన్నారు. దీనిపై తక్షణం జిల్లా ఉన్నతాధికారులు స్పందించి పాడేరు జిల్లాలో మైదాన ప్రాంత గిరిజన గ్రామాలను చేర్చాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కుమ్మరి కనకయ్య, జి అప్పన్న, కడుతుల దేముడు, కొండమ్మ, పైడితల్లి తదితరులు పాల్గొని నిరసన వ్యక్తం చేశారు.

### అప్పన్న సేవలో ఎండోమెంట్ ట్రిబ్యునల్ జడ్జి హరినాథ్ మరియు ఆర్టీసీ కమిషనర్ మల్లికార్జున రెడ్డి



సింహాచలం: శ్రీ సింహాద్రి అప్పన్న సేవలోఎండోమెంట్ ట్రిబ్యునల్ జడ్జి హరినాథ్ మరియు ఆర్టీసీ కమీషనర్ మల్లికార్జున రెడ్డి కుటుంబసమేతంగా దర్శించారు సింహగిరి కి చేరుకున్న వీరికి ఆలయ ఈ ఓ సూర్య కళ వేధ మంత్రాలు మంగళ వాయిద్యాల నడుమ స్వాగతం పలుకగా అంతరాలయం లో వీరి గోత్ర నామాలతో ప్రత్యేక పూజలు జరపగా కప్పస్తంబ ఆలింగనం లక్ష్మి అమ్మవారి దర్శనం అనంతరం వైధికులు వేధ ఆశీర్వచనం అందించగా అధికారులు వీరికి స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.



# టిడ్కో గృహాల నిర్మాణాలు పూర్తి చేయాలి

### - సిపిఎం ఫ్లోర్ లీడర్ బి.గంగారావు



ములగాడ : (విజయభాను న్యూస్) : గ్రేటర్ విశాఖ పరిధిలోగల 62 వ వార్డు అచ్చం నాయుడు లోవ 58 వ వార్డు ములగాడ లో టిడ్కో గృహాలను వెంటనే నిర్మాణాలు పూర్తి చేయాలని సిపిఎం పార్టీ ఫ్లోర్ లీడర్లు 78వ వార్డు కార్పొరేటర్ డాక్టర్ బి. గంగారావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 58 వ వార్డు ములగాడ లో గల టిడ్కోగృహాలను ఆయన గురువారం సందర్శించి పరిశీలించారు. గంగారావు మాట్లాడుతూ సుమారు 250 గృహాలు నిర్మాణ పనులు ఆగిపోయాయని అన్నారు. రెండు బ్లాకులు తయారై ఒక బ్లాక్ మధ్యలో ఆగిపోయి ఇంకో మూడు బ్లాకులు పునాదులతో పనులు నిలచిపోయాయి. నిర్మాణ పనులు ప్రారంభించి. వెంటనే గృహ లబ్ధిదారులకు గృహాలు మంజూరు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ప్రజాధనం ప్రభుత్వం దుర్వినియోగం కాకుండా కాపాడే బాధ్యత ప్రభుత్వంపై ఉందని అన్నారు.ప్రభుత్వం రెండేళ్ల గడుస్తున్నా ఇంతవరకు ఇల్లులేని పేదల్లో ఆదుకోవడంలోప్రభుత్వం విఫలమైందని అన్నారు మల్కాపురంజోన్ పరిధిలోగల 4060 ఇల్లు గత ప్రభుత్వం ఇల్లు లేని పేదలకు ను గుర్తించి 500 నుండి 50వేలు వరకు డిడీలు కట్టించుకున్నారని అన్నారు. ప్రజల ఆశలు నిరాశ గా మిగిలాయని ఆవేదన వ్యక్తం చేశారు ప్రభుత్వం ఇప్పటికైనా గుర్తించి ఆగిపోయిన పనులు నిర్మాణం పూర్తి చేసి లబ్ధిదారుల అందరికీ ఇల్లు ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని కొరారు.

అక్కడకు వచ్చిన ప్రజలతో ఈ సమస్యను కౌన్సిల్ లో లేవనెత్తుతాని హామీ ఇచ్చారు.ఈ నెల 28న జివియంసి వద్ద జరిగే నిరసన కార్యక్రమంలో లబ్దిదారులు పాల్గోనాలని పిలుపు నిచ్చారు. ఈ గృహాల సందర్శనలో సిపిఎం పార్టీ మల్కాపురం జోన్ కార్యదర్శి పి. పైడ్రాజు జోన్ నాయకులు ఆర్ . లక్ష్మణమూర్తి పాల్గోన్నారు.

# ప్రగతిని శాఖల వారీగా సమీక్ష



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : రాష్ట్ర నీతి ఆయోగ్ ప్రభారీ ఆఫీసర్ జె. శ్యామలరావు వ్యవసాయ, విద్య, వైద్య, మహిళా శిశు సంక్షేమం, ఉపాధి హామీ పథకం, ఎపిఎంఐపి, నైపుణ్యాభివృద్ధి, తదితర శాఖల పై గురువారం వర్చువల్ విధానంలో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన జిల్లాలో జరుగుతున్న ప్రగతిని శాఖల వారీగా సమీక్షించారు. కలెక్టరేట్ నుండి పాల్గొన్న జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ మల్లికార్జున మాట్లాడుతూ వైద్య సిబ్బంది మారు మూల గ్రామాలకు వాహనాలు ద్వారా వెళ్లి వైద్య సేవలు అందిస్తున్నట్లు వివరించారు. నైపుణ్యాభివృద్ధి ద్వారా యువతకు ఉపాధి కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. ఉపాధి, వైద్య ఆరోగ్య శాఖ, విద్య, వ్యవసాయం, తదితర శాఖల ప్రగతిని ఆయన వివరించారు. ప్రణాళిక బద్ధంగా పనిచేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో సిపిఓ శ్రీనివాసరావు, డిఇఓ చంద్రకళ, డిఎంహెచ్ఓ విజయలక్ష్మి, ఐసీడీఎస్ నుండి ఎపిడి అనంతలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆర్థిక సహాయం



సబ్బవరం (విజయభాను న్యూస్) : తమ తోటి విద్యార్థి కొటాన నాయుడు ఈ నెల 4వ తేదీన కొన్ని అనారోగ్య కారణాల వలన మరణించడం జరిగింది అతని బార్య ఇద్దరు ఆడ పిల్లలు(ఫణి శ్రీ లలిత 8 సంవత్సరాలు,రక్షిత 6సంవత్సరాలు) ఆర్థికంగా వెనుకబడి ఉండడం వలన వారికి పూర్వ విద్యార్థులు అంతాకలిసి 70,000 వేల రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది మా పూర్వ విద్యార్థుల సంవత్సరం క్రితం కూడా 90,000 ఆర్థిక సహాయం(తల్లితండ్రులను కోల్పోయిన లోహితా,మానసలకు సహాయం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో సబ్బవరపు రామకృష్ణ,శిరం రెడ్డి రామకృష్ణ,సబ్బవరపు నరసింహమూర్తి, బండారు సత్తిబాబు, కొల్లి శ్రీనివాసరావు, ఎస్.కె.శ్రీనివాస్ పాల్గొన్నారు.

# విద్యార్థులు చదువుతో పాటు

## సమాజ సేవను అలవర్చుకోవాలి : డా.మానికిరెడ్డి





పాడేరు (విజయభాను న్యూస్) : విద్యార్థులు చదువుతో పాటు సమాజ సేవను పెంపొందించుకోవాలని శ్రీ మానికిరెడ్డి హెల్త్ కేర్ ఫౌండేషన్ చైర్మన్ డా,,మానికిరెడ్డి సత్యనారాయణ డా,ఎం.కె.బి.ఆర్ కళాశాలలో జరిగిన వీడ్కోలు సభలో ముఖ్య అతిధిగా పాల్గొని పిలుపునిచ్చారు..ఈ సందర్భంగా డా,,మానికిరెడ్డి సత్యనారాయణ మాట్లా డుతూ విద్యార్థులు భవిష్యత్తు లో ఉన్నత స్థానం సంపాదించాలంటే పుస్తకాలతో పాటు సమాజాన్ని కూడా బాగా చదవా లన్నారు. అంతే కాకుండా ఈ పోటీ ప్రపంచాన్ని జయించా లంటే మనం ఎప్పటికప్పుడు అప్డేట్ అవుతూ కొత్తవిషయాలను తెలుసుకోవాలన్నారు..ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డా,,బొడ్డు చెల్లయ్య, ప్రిన్సిపాల్ కె.సాగర్ కృష్ణ మరియు అధ్యాపకులు పాల్గొన్నారు.

# వార్డు ప్రజలకు కష్టంలో ఆపద్బాంధవుడిలా ఆదుకుంటూ

## కొనసాగుతున్న కందుల నాగరాజు సేవలు



అక్కయ్యపాలెం (విజయభాను న్యూస్) : వార్డు ప్రజలకు కష్టంలో ఆపద్బాంధవుడిలా ఆదుకునే కందుల నాగరాజు సేవలు కొనసాగుతూనే ఉన్నాయి.జీవీఎంసీ 32 వ వార్డు పరిధి చలువతోటకు చెందిన రాయల లక్ష్మి అనే మహిళ మృతిచెందిన సమాచారంతో వార్డు కార్పొరేటర్, కేవీఎన్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కందుల నాగరాజు గురువారం ఆమె ఇంటికి వెళ్లి కుటుంబసభ్యులను పరా మర్శించి ధైర్యం చెప్పారు.అనంతరం అంతిమ సంస్కారాల నిమిత్తం ఆర్థికసహాయ మందించి భరోసానిచ్చారు. బాధలో ఉన్న తమకు ధైర్యంచెప్పి సహాయపడినందుకు మృతురాలి కుటుంబ సభ్యులు పరిపరివిధాల కృతజ్ఞతలు తెలిపారు. నాగరాజు వెంట వార్డు వైసీపీ ఇంచార్జి బదరీనాథ్,సీత, విజయ తదితరులు పాల్గొని మృతురాలి కుటుంబసభ్యులకు ధైర్యం చెప్పారు.

# ఎన్.ఎ.డి. ఫ్లై-ఓవర్ పై నాలుగు అవుట్ పోస్టులు ఏర్పాటు



నర్సీపట్నం (విజయభాను న్యూస్) : మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ మేయర్ గొలగాని హరి వెంకట కుమారిచే జివిఎంసి సౌజన్యంతో ఏర్పాటుచేసిన ఎన్ఎడి ఫ్లై- ఓవర్ పై నలువైపుల అవుట్ పోస్టులను గురువారం జివిఎంసి కమిషనర్ డాక్టర్ జి. లక్ష్మిశతో కలసి ప్రారంబించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ పోలీస్ శాఖ విన్నపం మేరకు జివిఎంసి నిధులతో ఎన్ఎడి ఫ్లై-ఓవర్ పై నాలుగు పోలీస్ అవుట్ పోస్టులను ఏర్పాటు చేశారని, ఒక్కొక్క అవుట్ పోస్ట్ ను ఏర్పాటు చేయుటకు లక్ష రూపాయలు చొప్పున నాలుగు లక్షల రూపాయల వ్యయం అయిందని, ఎన్ఎడి వద్ద వాహనాల రద్దీతో ప్రమాదాలు చోటు చేసుకోవడంతో పాటు, ట్రాఫిక్ స్తంభించడంతో ఇబ్బందులు తలెత్తుతున్నాయని, వాటి పరిష్కారానికి ఈ అవుట్ పోస్టుల ద్వారా నిరంతరం నిఘా ఉంచి ప్రమాదాలు జరగకుండా చూడవచ్చని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్, పర్యవేక్షక ఇంజినీర్ రాజారావు, జోనల్ కమిషనర్ చక్రవర్తి, కార్యనిర్వాహక ఇంజనీర్ సంతోషి, 5వ పట్టణ ట్రాఫిక్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కె. కృష్ణ, ఇతర జివిఎంసి ఇంజనీరింగ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## వీఆర్ఏ లకు కనీస వేతనం ఇవ్వాలని

# సిఐటియు ఆధ్వర్యంలో రాస్తారోకో



భీమునిపట్నం (విజయభాను న్యూస్) : పద్మనాభం ఆనంద పురం భీమిలి మండలాల తగరపువలస లో ఆంధ్ర ప్రదేశ్ గ్రామ రెవిన్యూ సహాయకుల సంఘం సిఐటియు ఆధ్వర్యంలో సిఐటియు చిట్టివలస కార్యాలయం నుండి తగరపువలస అంబేద్కర్ కూడలి మీదుగా సంత తాతా థియేటర్ మీదుగా అంబేద్కర్ కూడలి వరకు రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూవీఆర్ఏల కు కనీస వేతనం 26,000 చెల్లించి డి ఎ తో కూడిన వేతనం ఇవ్వాలని, ఇచ్చిన డి ఏ రికవరీ ఉత్తర్వులు రద్దు చేయాలని కుటుంబంలో ఉద్యోగం ఇవ్వాలని నామిని లను వి ఆర్ ఎల్ గా ప్రమోట్ చేయాలని చనిపోయిన కార్మికులకు పి ఎఫ్ గ్రాడ్యు టీ చెల్లించాలని విఆర్ఏలు ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని పిఆర్సి వర్తింపచేయాలని తదితర డిమాండ్లు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆర్ ఎస్ ఎన్ మూర్తి విఆర్ఏ మూడు మండలాల గౌరవ అధ్యక్షులు రవ్వ నర్సింగరావు కెవిపిఎస్ జిల్లా అధ్యక్షురాలు భాగం లక్ష్మి సిఐటియు భీమిలి మండల అధ్యక్షులు ఎస్ అప్పలనాయుడు వీఆర్ఏ సంఘం అధ్యక్షులు బి సూరిబాబు పద్మనాభం పొట్నూరు సాదు ఆనందపురం వీఆర్ఏ సంఘం అధ్యక్షులు పోలిపల్లి అప్పలరాజు మూడు మండలాల వీ ఆర్ఏ సంఘాలు ప్రధాన కార్యదర్శులు మూడు మండలాల వీఆర్ఏలు పాల్గొన్నారు.

# మరణించిన బాధిత కుటుంబానికి పరామర్శ

## జనసేన ఎక్స్ ఎంపిటిసి సాయిబాబా, దురియా,అల్లంగి, రామకృష్ణ, సన్యాసిరావు



అరకులోయ(విజయభానున్యూస్) : మండలంలోని సుంకర మెట్ట పంచాయతీ పరిధిలోగల గేటు వలస గ్రామానికి చెందిన మజ్జి, ధర్మరాజు అనారోగ్యం తో బాధపడుతూ మంగళవారం మరణించిన వార్త విన్న జనసైనికులు మాజీ ఎంపీటీసీ సాయిబాబా. రామకృష్ణ. సన్యాసి రావు. గురు వారము వారి స్వగ్రామం ఇంటి వద్దకు వెళ్లి వారి కుటుంబానికి పరా మర్శించారు, అనంతరం ఈ సంద ర్భంగా సాయి బాబా. రామకృష్ణ మాట్లాడుతూ ప్రభుత్వం తక్షణమే బాధిత కుటుం బానికి ఆదుకోవాలని ఈ సందర్భంగా ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మరణిం చిన బాధిత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగాన్ని అమలు చేయడంలో ప్రభుత్వం విఫలం

**- టీడీపీ జాతీయ నాయకుడు నారా లోకేష్ నర్సీపట్నంలో అయ్యన్న కుటుంబానికి ఓదార్పు**

**- అయ్యన్న రాజకీయాల్లోకి వచ్చేనాటికి ముఖ్యమంత్రి పాలు తాగి ఉండడని ఎద్దేవ**



నర్సీపట్నం (విజయభాను న్యూస్) : భారత రాజ్యాంగాన్ని అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం అవుతోం దనీ,ఆంధ్రప్రదేశ్ లో రాజారెడ్డి రాజ్యాంగం అమలు అవుతుందనీ టీడీపీ జాతీయ నాయకులు నారా లోకేష్ ఆరోపించారు అయ్యన్నపాత్రుడు రాజకీయాల్లోకి వచ్చేసరికి రాష్ట్ర ముఖ్యమంత్రి కనీసం పాలుతాగే వయసు ఉండదేమో అని ఎద్దేవా చేశారు అటువంటి నాయకుల పై కేసులు పెట్టడం దారుణం అన్నారు.గుడివాడ లో కేసినో ఎర్పాటు చేసిన ప్రతిపక్ష నేత ఇంటిపై దాడి చేసిన నో పోలీస్..అన్నారు.వైసీపీ నేతలు ఎం మాట్లాడిన వాళ్ళను వదిలేస్తున్నారన్నారు. టీడీపీ కు చెందిన వారిపై 3,250 కేసులు పెట్టారనీ ..33 మంది టీడీపీ కార్యకర్తలను హత్య చేశారని ఆరోపణలు చేశారు.అధికారులు ఉపాధ్యాయులు ఉద్యమాలు చేస్తే అశోక్ బాబును అరెస్ట్ చేయడం దారుణమన్నారు. గంజాయి గురించి అడిగితే పట్టాభి ని అరెస్ట్ చేయడం సిగ్గుచేటన్నారు.మాజీ స్పీకర్ కోడెల శివప్రసాదరావు ని ఎన్నో రకలుగా వేధించి ఆత్మహత్య కు ప్రేరేపించారని ఆరోపించారు.అచ్చంనాయుడును ఏం చేశారు..పోనీ ఆయన్ని ఏమైనా చేయగలిగారా అన్నారు.అమరావతి చలో అసెంబ్లీ కు పిలిపునిస్తే గల్లా జయదేవ్ ను వేదించారన్నారు.ధర్మవరంలో, పులివెందుల లో, రామతీర్థం లో తెలుగుదేశం నేతలపై కేసులు పెట్టి వేధించారని అన్నారు.ఎవరికీ అపకారం చేయని అశోక్ గజపతిరాజు ను కూడా వేధించారని ఆవేదన వ్యక్తం చేశారు. నర్సీపట్నం లో మత్తు డాక్టర్ సుధాకర్ మరణానికి ప్రభుత్వమే కారణమన్నారు..ఇది ప్రభుత్వ హత్య అన్నారు.ప్రభుత్వం చేస్తున్న పనులను ఎండగడుతున్నారని సాధారణ ప్రజలను కూడా వేధిస్తున్నారని అన్నారు. అయ్యన్నపాత్రుడు కేవలం యూజ్లెస్ ఫెలో అనే మాటలు మాత్రమే వాడితే ..కేసు పెట్టారు అన్నారు.అయ్యన్న మాట్లాడింది తప్పు అయతే మా అమ్మ పైన మాట్లాడిన వాళ్ళపై ఎందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోలేదన్నారు. ఇది నర్సీపట్నం మా ఉక్రెయినా....నాకు అర్థం కావడం లేదు..అని ఆవేశంగా అన్నారు. అయ్యన్నపాత్రుడు మంత్రి అయ్యే నాటికి జగన్మోహన్ రెడ్డి కి పాలు తాగే వయసు కూడా ఉండి ఉండకపోవచ్చు అన్నారు. అయ్యన్నపాత్రుడు స్పీడ్ ను మేము కూడా అందుకోలేక పోతున్నామని అన్నారు.ప్రభుత్వం అండ చూసుకొని విర్రవీగుతున్న వైసీపీ నేతలకు అధికారులు మా ప్రభుత్వం వస్తే ఇబ్బందులు తప్పవు అని హెచ్చరించారు. విదేశాలకు పారిపోతే కూడా పట్టుకుంటామన్నారు.రెండు చెంపలు వాయిస్తామన్నారు. రాజా రెడ్డి రాజ్యం అమలు చేసే నేతలు, అధికారులు పాత డీజీపీ కు పట్టిన గతే... పడుతుందని మర్చిపోవద్దని హెచ్చరించారు.

12 మంది సీనియర్లను కాదని , కొత్త డీజీపీ నియమించారు, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వ్రాసిన రాజ్యాంగం ప్రకారం ప్రభుత్వం నడవాల్సి ఉందన్నారు.ఆయన రాజ్యాంగాన్ని కాపాడాలని కోరుతున్నాను అని రెండు చేతులతో నమస్కరించి అడిగారు.అయ్యన్నపాత్రుడు కుటుంబ సభ్యులకు మేము ఎప్పుడూ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. మాజీమంత్రి సతీమణి చింతకాయల పద్మావతి చాలా ధైర్యంగా ఉన్నారని ఆమెను ప్రశంసించారు.ఆయన కుటుంబ సభ్యులు ఆయనతోపాటు టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ 20 మున్సిపల్ కౌన్సిలర్ చింతకాయల రాజేష్ దంపతులు కుటుంబ సభ్యులు విలేకరుల సమావేశంలో పాల్గొన్నారు.

# వీఆర్ఏల దీక్షలకు బహుజన ఐక్యవేదిక అధ్యక్షులు నాగరాజు మద్దతు



గొలుగొండ (విజయభాను న్యూస్) : గొలుగొండ మండలంలో తమ సమస్యలు పరిష్కరించాలని గ్రామ రెవెన్యూ సహాయకులు గత 17 రోజుల నుండి చేస్తున్న రిలే నిరాహార దీక్షలకు బహుజన ఐక్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు బట్టా నాగరాజు మద్దతు తెలియజేశారు. ఈ మేరకు దీక్షా శిబిరం వద్దకు వెళ్లి మోకాళ్ళపై నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీఆర్ఏలకు పనికి తగ్గ వేతనం ఇవ్వాలని, వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వీఆర్ఏలు పాల్గొన్నారు.

# విజయభాను సంపాదకీయం

## భావితరానికి బంగరుబాటలు

రేపటి ఉద్యోగాలకు అత్యవసరమైన నైపుణ్యాలను గుర్తించడం, నేటి విద్యార్థుల్లో వాటికి ప్రోదిచేసేలా కార్యాచరణ రూపొందించడం, ఆ మేరకు పిల్లల సామర్థ్యానికి పదును పెట్టడం- నవతరం భవితకు బంగరుబాటలు వేసే విశిష్ట విధానాలివి. సింగపూర్, జర్మనీ ప్రభృత దేశాలు ఆ మేరకు ప్రత్యేక కార్యక్రమాలతో తమ విద్యార్థులను ప్రణాళికాబద్ధంగా సానపడు తున్నాయి. తద్భిన్నంగా కాలంచెల్లిన పాఠ్యప్రణాళికలతో దేశీయంగా చదువులు చట్టుబండలవుతున్నాయి. భారతీయ పరిశ్రమల సమాఖ్య భాగస్వామ్యంతో 'వీబాక్స్' సంస్థ వెలువరించిన 'ఇండియా నైపుణ్యాల నివేదిక-2021' ప్రకారం- దేశవ్యాప్తంగా నూతన ఎంసీఏ పట్టభద్రుల్లో ఉద్యోగాలు సాధించగలిగిన సమర్థులు కేవలం 22శాతం. పాలిటెక్నిక్ పరిస్థితీ అధ్వానమే! దాన్ని పూర్తిచేస్తున్న వారిలో మూడొంతుల మంది తగిన నైపుణ్యాలను ఒడిసిపట్టలేకపోతున్నారు. ఎంబీఏ, ఇంజినీరింగ్ విద్యార్థుల్లో సగంమందికి పైగా సామర్థ్యాల లేమితో ఉద్యోగాల సాధనలో వెలాతెలాపోతున్నారు. 'భారతరత్న' సీఎన్ఆర్ రావు గతంలో ఉద్ఘాటించినట్లు- పాఠ్యాంశాల నవీకరణలో చురుగ్గా వ్యవహరించని విశ్వవిద్యాలయాలు, ఉన్నత విద్యాసంస్థలదే ఈ పాపం! పాఠ్యపుస్తకాల నుంచి పరీక్షల నిర్వహణ వరకు మేటవేసిన పలు సమస్యలతో బడి చదువులూ అదే తీరుగా వట్టిపోతున్నాయన్నది యథార్థం. కొవిడ్ మహమ్మారి విజృంభించి విద్యాప్రమాణాలు మరీ దిగనాసిపోయిన దుస్థితిలో... 2022-23 విద్యాసంవత్సరానికి బోధనా ప్రణాళికల హేతుబద్ధీకరణకు జాతీయ విద్యా పరిశోధన, శిక్షణ మండలి (ఎన్సీఈఆర్టీ) సమాయత్తమవుతోంది. సంక్షోభ సమయంలో పిల్లలపై భారం తగ్గించేందుకు పాఠ్యపుస్తకాల్లో మార్పులుచేర్పులు చేయాలని ఆ సంస్థ తాజాగా నిశ్చయించింది. తరగతి గదిలో మూసవిధానాల దుష్ఫలితంగా భారతీయ విద్యార్థుల్లో అత్యధికులు జ్ఞానార్జనలో విఫలమవుతున్నారని యునిసెఫ్ లోగడే హెచ్చరించింది. దేశాభివృద్ధికి విఘాతకరమైన ఆ దురవస్థ తొలగిపోవాలంటే- అన్ని స్థాయుల పాఠ్యప్రణాళికలూ ఎప్పటికప్పుడు నవ్యతను సంతరించుకోవాలి. మార్కులు, ర్యాంకులే లక్ష్యంగా సాగే బట్టీ చదువుల్ని వదిలిపెట్టి భావితరానికి జీవన నైపుణ్యాలను అందించే మేలిమి విద్యావ్యవస్థను కొలువుతీర్చాలి! చిన్ననాటి నుంచే వృత్తివిద్యలను బోధిస్తే, ఏ దశలో చదువుకు దూరమైనా పిల్లలు తమ కాళ్లపై తాము నిలబడగలరన్నది మహాత్ముడి మేలిమి సూచన. దశాబ్దాలుగా దాన్ని నిర్లక్ష్యం చేసిన పాలకుల పుణ్యమా అని దేశీయ యువశక్తి నీరుగారిపోతూ, నిరుద్యోగ భూత కబంధ హస్తాల్లో విలవిల్లాడుతోంది. సమగ్ర శిక్షా పథకం కింద దేశవ్యాప్తంగా 14 వేలకు పైగా పాఠశాలల్లో దాదాపు 16 లక్షల విద్యార్థులకు వృత్తివిద్యా బోధన కొనసాగుతోందని కేంద్ర ప్రభుత్వం ఇటీవల లోక్‌సభలో ప్రకటించింది. దేశీయంగా మొత్తం బడిపిల్లల సంఖ్య(పాతిక కోట్ల మందికి పైగానే)తో పోలిస్తే అది చాలా స్వల్పం. పాఠశాలల్లో వృత్తివిద్యలను సమధికంగా ప్రోత్సహిస్తూనే- డిగ్రీ విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దేందుకు ఉద్దేశించిన 'జీవన్‌కౌశల్' ప్రణాళికను పూర్తిస్థాయిలో పట్టాలకు ఎక్కించాలి. 21వ శతాబ్ది నైపుణ్యాలైన సృజనాత్మకత, విమర్శ నాత్మక బుద్ధి కుశలత, సాంకేతిక ప్రజ్ఞ, సంభాషణ, సమస్యా పరిష్కార సామర్థ్యాలను విద్యార్థుల్లో ఇనుమడింపజేసేలా పాలకుల కార్యాచరణ పదునుతేలాలి. 2030 నాటికి 30 కోట్ల మంది భారతీయ యువతీ యువకులకు నైపుణ్య శిక్షణ అందించేందుకు ప్రైస్‌వాటర్‌కూపర్స్, యునిసెఫ్ ఇటీవల ముందుకొచ్చాయి. కనీస మౌలిక వసతులు, ఉపాధ్యాయుల కొరతతో కునారిల్లుతున్న పాఠశాలల స్థితిగతులు సత్వరం మెరుగు పడితేనే విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి పునాదులు పటిష్ఠ మవుతాయి. అంతర్జాతీయ శక్తిగా భారతదేశం వెలుగు లీనాలంటే- చదువుల్లో సమూల సంస్కరణలకు శ్రీకారం చుట్టి, భావి తరాన్ని నిపుణ మానవ వనరులుగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వాలు ముందడుగు వేయాల్సిందే!

## మార్చి 7నుంచి ఏపీ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు

*- మంత్రి మేకపాటి, మాజీ ఎమ్మెల్యే ఎల్లసిరి శ్రీనివాసులు రెడ్డి లకు సంతాపం తెలపనుంది*




అమరావతి (విజయభాను న్యూస్) : రాష్ట్ర అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలను వచ్చే నెల 7 నుంచి ప్రారంభించనున్నారు. 15 నుంచి 20 పనిదినాలు ఉండేలా సమావేశాలు నిర్వహించాలనే యోచనలో ఉన్నట్లు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. తొలిరోజు దివంగత మంత్రి మేకపాటి గౌతమ్ రెడ్డి మృతిపట్ల అసెంబ్లీలో సంతాపం తెలియజేయనున్నారు. రాష్ట్ర అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలను వచ్చే నెల 7 నుంచి ప్రారంభించనున్నారు. మార్చి నెలాఖరు వరకు సమావేశాలను నిర్వహించే అవకాశం ఉన్నట్లు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. 15 నుంచి 20 పనిదినాలు ఉండేలా సమావేశాలను నిర్వహించవచ్చని అంటున్నారు. మార్చి 7న తొలిరోజు దివంగత మంత్రి మేకపాటి గౌతమ్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఎల్లసిరి శ్రీనివాసులు రెడ్డి, మృతిపట్ల అసెంబ్లీలో సంతాపం తెలియజేయనున్నారు.

## గీతం పాలకమండలిలో నూతన సభ్యులు


చల్లా రాజేంద్రప్రసాద్


ఎమ్.ఆర్.కె.ప్రసాదరావు


వాసిరెడ్డి తపోవర్ధన్

సాగర్‌నగర్ : (విజయభాను న్యూస్) : గీతం పాలకమండలి సభ్యులుగా వివిధ రంగాలకు చెందిన ముగ్గురు ప్రముఖులను నియమిస్తూ గీతం అధ్యక్షుడు ఎమ్.శ్రీభరత్ నిర్ణయం తీసుకున్నారు. అనిల్ నీర్‌కొండ ఎడ్యుకేషన్ సొసైటీ వ్యవస్థాపకుడు, కార్యదర్శి మరియు ఆర్వీఎంటర్ ప్రైజెస్ మేనేజింగ్ పార్టనర్ వాసిరెడ్డి తపోవర్ధన్, ఎమ్‌విఆర్ ఇన్‌ఫ్రాప్రాజెక్ట్స్ ప్రైవేట్‌లిమిటెడ్ మేనేజింగ్ డైరక్టర్ ఎమ్.ఆర్.కె.ప్రసాదరావు, సిసిఎల్ ప్రొడక్ట్స్ (ఇండియా) లిమిటెడ్ ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్ చల్లారాజేంద్రప్రసాద్ లను పాలక మండలి లోకి ఆహ్వానిస్తున్నట్లు గీతం అధ్యక్షుడు ఎమ్.శ్రీభరత్ తెలిపారు. గీతం ప్రగతిలో నూతన పాలక మండలి సభ్యుల పారిశ్రామిక అనుభవాన్ని, సలహాలను ఉపయోగించుకుంటామని ఆయన పేర్కొన్నారు.

## గిరిజనులు సాగుచేసుకుంటున్న పోడు భూములకు పట్టాలు ఇవ్వాలి

*గిరిజనులు పండించిన కాఫీకి గిట్టుబాటు ధర కల్పించాలి జనసేన నాయకులు*



అరకులోయ (విజయభాను న్యూస్)మండలం లోని చినలబడు పంచాయతీ పరిధిలో గల దొర వలస గ్రామం లో గురువారం జనసేన పార్టీ ఎక్స్ ఎంపీటీసీ సాయిబాబా. రామకృష్ణ ఆధ్వర్యంలో జనసేన బృందం ఆయా గ్రామాల్లో పర్యటించారు, ముందుగా ను గ్రామస్తులతో సమావేశమై సమస్యల పట్ల చర్చించారు, ముఖ్యంగా పోడు భూములకు పట్టాలు నేటి వరకు సాగులో ఉన్న గిరిజనులకు ప్రభుత్వం కల్పించలేదని, గిరిజనుల పండించిన కాఫీని గిట్టుబాటు ధర కల్పించడం లేదని జనసేన దృష్టికి తీసుకొచ్చారు, అనంతరం జనసేన పార్టీ నాయకులు మాదల శ్రీ రాములు, సాయిబాబా, రామకృష్ణ మాట్లాడుతూ ప్రభుత్వం తక్షణమే గిరిజనులు సాగుచేస్తున్న పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని గిరిజనుల పండించిన కాఫీని గిట్టుబాటు ధర కల్పించాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు, అనంతరం గిరిజనులతో పాటు జనసేన ఆధ్వర్యంలో సాగులో ఉన్న పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని ప్రభుత్వానికి నినాదాలు చేస్తూ నిరసన తెలిపారు, ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జన సైనికులు సంతోష్ కుమార్ సింగ్, గ్రామస్తులు పాల్గొన్నారు

## పాఠశాల చదువులే పరిశోధనలకు పునాది

*గీతం "స్తుతి" పారంభంత్సవంలో ఎన్.ఎస్.టి.ఎల్.డైరక్టర్*



సాగర్‌నగర్ : (విజయభాను న్యూస్) : శాస్త్ర విజ్ఞాన పరిశోధనలకు పాఠశాల చదువులే పునాది వంటివని ముఖ్యంగా గణితం, భౌతిక, జీవ రసాయన శాస్త్రాలు అర్థం చేసుకుని చదవగలిగితే విద్యార్థులు దేశం గర్వించతగ్గ శాస్త్రవేత్తలుగా ఎదగ గలుగుతారని ప్రఖ్యాత శాస్త్రవేత్త, నేవల్ సైన్స్ అండ్ టెక్నలాజికల్ లేబోరేటరీ (ఎన్ఎస్‌టిఎల్) డైక్టర్ డాక్టర్ వై.శ్రీనివాసరావు పేర్కొన్నారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో కళాశాలల విద్యార్థులకు ఆంధ్రప్రదేశ్‌లో సైన్స్ పరిశోధనలపై అవగాహన పెంచే నిమిత్తం నిర్దేశించిన ''స్తుతి'' ప్రాజెక్టును గురువారం ఆయన ముఖ్యఅతిధిగా హజరై ప్రారంభించారు. పాఠశాలలలో, ఆపై కళాశాలలలో బోధించే శాస్త్రవిజ్ఞానాన్ని ప్రయోగాత్మకంగా పరిశీలిస్తూ కొత్త ఆలోచనలు విద్యార్థులు పెంపొందించుకోవాలన్నారు. దేశ రక్షణ విభాగం పరిశోధనలలో తాము ఉపయోగించే పరిజ్ఞానానికి చాలా వరకు పాఠశాల స్థాయిలో అవగాహన చేసుకునే చిన్న,చిన్న ప్రాక్టికల్స్ మూలమని ఆయన తెలిపారు. దేశానికి అవసరమైన జలాంతర్గాములు, యుద్ధ విమానాలు ఇతరత్రా రక్షణ సామాగ్రి రూపకల్పనలో తమకు ఇంటర్ స్థాయిలో చదివిన గణిత, భౌతిక, రసాయన సూత్రాలను ఏవిధంగా ఉపయోగపడింది ఆయన వివరించారు. భారత శాస్త్ర సాంకేతిక విభాగం (డిఎస్‌టి) సంహకారంతో గీతం ఆంధ్రప్రదేశ్‌లో శాస్త్ర, విజ్ఞాన విస్తరణకు ప్రారంభిస్తున్న ''స్తుతి'' కార్యక్రమానికి తమ వంతు సహకారం కూడా ఉంటుందన్నారు. ఈ సందర్భంగా గీతం వైస్ ఛాన్స్‌లర్ ప్రొఫెసర్ కె.శివరామకృష్ణ మాట్లాడుతూ గీతం విశ్వవిద్యాలయంలో జరుగుతున్న వివిధ పరిశోధనల ఆధారంగా ఆంధ్రప్రదేశ్‌లో స్తుతి ప్రాజెక్టు అమలకు భారత శాస్త్ర సాంకేతిక విభాగం గీతంను ఎంపిక చేసిందని తెలిపారు. ప్రాజెక్టు అమలు ద్వారా విజ్ఞాన శాస్త్ర పరిశోధనల పట్ల విద్యార్థులకు, అధ్యాపకులకు దిశానిర్దేశం చేస్తామన్నారు. స్తుతి ప్రోజెక్టు కో-ఆర్డినేటర్ ప్రొఫెసర్ బళ్ళ శ్రీనివాసప్రసాద్ మాట్లాడుతూ స్తుతి ప్రాజెక్టు అమలకు రాష్ట్రంలో 10 ప్రాంతాలను, కళాశాలలను ఎంపిక చేసామని తెలిపారు. ప్రాజెక్టు సమర్థంగా అమలు చేయడం ద్వారా భవిష్యత్తులో గీతం డిఎస్‌టి అమలు విభాగంగా ఆంధ్రప్రదేశ్‌లో పనిచేసే అవకాశం ఉందన్నారు. కార్యక్రమంలో గీతం అకడమిక్ ప్రో-వైస్ ఛాన్స్‌లర్ ప్రొఫెసర్ జయశంకర్ వారియర్, గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ డీన్ ప్రొఫెసర్ విజయ శంకర్, గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ప్రిన్స్‌పాల్ ప్రొఫెసర్ ఎమ్.శరత్‌చంద్రబాబు, ప్రాజెక్టు సహ కో-ఆర్డినేటర్ డాక్టర్ కె.సురేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.




## 54,55 వార్డులో ఓపెన్ జిమ్ లకు శంకుస్థాపన చేసిన కె కె రాజు



కంచరపాలెం (విజయభాను న్యూస్) : యువత, మహిళ ఆరోగ్యం మెరుగుపరిచేందుకు వార్డుల వారీగా ఓపెన్ జిమ్ ఏర్పాటుకు చర్యలు చేపట్టినట్లు విశాఖ ఉత్తర నియోజక వర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్క్యాప్ చైర్మన్ కె కె రాజు పేర్కొన్నారు. ఈమేరకు కంచరపాలెం జాతీయ రహదారి అనుకొని ఉన్న గ్రీన్ బిల్ట్ లో జీవీఎంసీ 54 , 55 వ వార్డుకు సంబందించి 5 లక్షల నిధులతో ఏర్పాటు చేయనున్న ఓపెన్ జిమ్ పనులను కె.కె రాజు శంకుస్థాపన చేసారు . ఈసందర్బంగా కె కె రాజు మాట్లడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి చొరవతో సుందర నగరంగా రూపుదిద్దుకున్న విశాఖ నగరాన్ని క్లిన్ అండ్ గ్రీన్ గా మార్చేందుకు ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు వార్డు ల వారీగా అబివృద్ధి పనులకు సంబందించి మాష్టర్ ప్లాన్ రూపొందించడం జరిగిందన్నారు . అందులో బాగంగా ప్రతి వార్డుకు సంబందించి సచివాలయాలు, వార్డు కార్పొరేటర్ ల ద్వార సమస్యలను గుర్తించి రోజుల వ్యవధిలో పరిష్కరించడం జరుగుతుందన్నారు.అదే విదంగా వార్డు మాష్టర్ ప్లాన్ లో బాగంగా తాగు నీరు, మరుగు నీరు, నగర అబివృద్ధికి సంబందించి వార్డు ల వారీగా కోటి ఏబై లక్షలు వ్యచించి పలు అబివృద్ధి పనులు చేపట్టినట్లు వెల్లడించారు.

కార్పొరేషన్ ఏర్పడి ఏడాది పూర్తయిన సందర్బంగా వార్డు కార్పొరేటర్ లను గౌరవిస్తూ ప్రతి వార్డు కార్పొరేటర్ కు 5 లక్షల నిధులను మంజూరు చేయడం జరిగిందన్నారు . వారి సూచనల మేరకు యువత , మహిళ ఆరోగ్యం పై దృష్టి సారించిన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి గ్రీన్ బెల్ట్ ను పరిరక్షించే విదంగా జాతీయ రహదారులకు అనుకుని ఉన్న గ్రీన్ బెల్ట్ లో ఓపెన్ జిమ్ ఏర్పాటుకు చర్యలు చేపట్టారని అన్నారు. జిమ్ నిత్యం పాదచారులకు , యువతకి, స్థానిక మహిళలకు ఉపయోగ కరంగా ఉంటుందన్నారు.అలాగే వార్డు కార్పొరేటర్ లు , సచివాలయ సిబ్బంది, గ్రామ వాలంటిర్ లు కుల మతాలు , రాజకీయలకు అతితంగా పనిచేస్తున్నరని వారి సేవలు అబినందనీయమన్నారు. అంతకు ముందు కార్యక్రమంలో పాల్గొన్న ఆయన స్థానిక గ్రామాల్లో పర్యటించి స్థానికుల సమస్యలను నేరుగా అడిగి తెలుసుకున్నారు .

ఈ కార్యక్రమంలో జీవీఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యురాలు 55 వ వార్డు కార్పొరేటర్ శశికళ, 54వ వార్డు కార్పొరేటర్ చల్లా రజనీఈశ్వరావు, దుప్పలపాటి శ్రీనివాసరావు సిద్ధార్థ, గంగా మహేష్ రత్నాకర్, శ్యామ్ కుమార్ రెడ్డి, ఎర్రంశెట్టి శ్రీనివాస్,దివాకర్ రెడ్డి, చిరంజీవి, శ్రీనివాస రెడ్డి, జామి దాసు, శివారెడ్డి, సంతోష్, రమణమ్మ,లక్ష్మి,కరుణ ,తదితరులు పాల్గొన్నారు

## మద్యహ్నాబోజనపథకం సక్రమంగా అమలు చేయాలి

*పరవాడ వైస్ ఎంపిపి బంధం నాగేశ్వరావు*



పరవాడ : పరవాడ మండలం రావాడ పంచాయతీ లో జడ్ పిహెచ్ హై స్కూల్ లో మరియు రావాడ అంగన్వాడీ కేంద్రాన్ని పరవాడ వైస్ ఎంపిపి బంధం నాగేశ్వరావు గురువారం సందర్శించి మధ్యాహ్నం భోజనం పథకంఎలా అమలుజరుగుతుందో పరిశీలించారు. మద్యహ్నాబోజన పథకం పైఉపాధ్యాయులని విద్యార్థుల ని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమం లో హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు , వైసీపీ గ్రామ అధ్యక్షులు కావాలి వాసు , వార్డ్ మెంబెర్ మొల్లి వెంకట్ , సిరిపురపు చంటి మరియు పాఠశాల ఉపాధ్యాయులు తథీతర్లు పాల్గొన్నారు.

## సత్యదేవుడ్ని దర్శించుకున్న పర్యాటక శాఖ మంత్రి అవంతి శ్రీనివాస్



అన్నవరం (విజయభాను న్యూస్) : తూర్పుగోదావరి జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివార్ని గురువారం ఆంధ్రప్రదేశ్ పర్యాటక శాఖ మంత్రి అవంతి.శ్రీనివాస్ శ్రీ స్వామివార్ని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయనకు దేవస్థానం చైర్మెన్ ఐ.వి. రోహిత్,పిఆర్వో కొండలరావు,ఐ.వి.రామారావు ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికారు. దర్శనం అనంతరం వేద పండితులు వేద ఆశీర్వచనం గావించగా చైర్మెన్ ఐ.వి.రోహిత్ శ్రీ స్వామివారి శేష వస్త్రమును. ప్రసాదమును అందజేశారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం పిఆర్వో కొండలరావు. సూపరింటెండెంట్ ఐ.వి.రామారావు,టెంపుల్ ఇన్స్పెక్టర్ అడ్డాల. గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

## 'ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర షెడ్యూల్ తెగల కమిషన్ లో సభ్యులుగా నియమితులైన

### మత్యరస విశ్వేశ్వరరాజు అభినందనలు తెలుపుతూ ఘన సత్కారం



పాడేరు విజయభాను న్యూస్) : తొలిసారిగా వైస్సార్సీపీ ప్రభుత్వం గిరిజనులకై ప్రత్యకంగా ఏర్పాటు చేసిన "ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర షెడ్యూల్ తెగల కమిషన్ లో సభ్యులుగా నియముతులైన మత్యరస విశ్వేశ్వరరాజు ను "ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ట్రైకార్ చైర్మన్" సతక బుల్లిబాబు స్థానిక ఎంపీ కార్యాలయంలో వారిని అభినందిస్తూ పుష్పగుచ్ఛము అందజేసి దుశాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా "ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ట్రైకార్ చైర్మన్"సతక బుల్లిబాబు మాట్లాడుతూ...

రాష్ట్ర ప్రభుత్వం గిరిజనులకై ప్రత్యకంగా "ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర షెడ్యూల్ తెగల కమిషన్" ఏర్పాటు చేయడమే కాకుండా గిరిజనుల చట్టాలపై అవగాహించి డాక్టరేట్ పొందిన డా:కుంభ రవిబాబు ని కమిషన్ చైర్మన్ గా నియమించడం ఎంతో సంతోషకరం అన్నారు. అలానే ఉన్నత చదువులు అభ్యసించి న్యాయవాద వృత్తి చేపట్టి గిరిజనులకు సేవ చేయాలనే గొప్ప సంకల్పంతో రాజకీయ ఆరెంగేట్రం చేసిన మత్యరస విశ్వేశ్వరరాజు కి కమిషన్ సభ్యులుగా నియమించడం ఆనందకరమన్నారు. ప్రభుత్వ అవతరణకు ప్రజల కోసం నిరంతరం తాపత్రయపడే వారిని ఎల్లపుడు వైస్సార్సీపీ గుర్తిస్తుందనడానికి ఇదే నిదర్శనం అని హర్షం వ్యక్తం చేసారు.ఈ కార్యక్రమంలో సర్పంచులు చిట్టమ్మ, లక్ష్మారావు, చిట్టిబాబు మహిళా అధ్యక్షురాలు లక్ష్మి కొండమ్మ, ఎంపీటీసీలు మీనా, రాణి, పాడేరు మాజీ మండల అధ్యక్షులు కూడా సింహాచలం, ఏఎంసి డైరెక్టర్ పాంగి నవీన్ మరియు నాయకులు కొర్ర కృష్ణ, ముద్దిలి సత్యనారాయణ, గల్లెలి మూర్తి, రామారావు, గంగరాజు మరియు పాడేరు మండల టౌన్ ప్రెసిడెంట్ పలసి రాము తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్ భీమా అందజేత



భీమునిపట్నం (విజయభాను న్యూస్) :జీవీఎంసీ ఒకటో వార్డు గాంధీ బొమ్మ నగరపు వీధి పరిధిలో ఉన్నటువంటి 28 వ వార్డు సచివాలయ పరిధిలో ఉన్నటువంటి రాజగిరి సతీష్ మరణాంతరము వారి కుటుంభ సభ్యులకు జీవీఎంసీ ఒకటో వార్డు వైసిపీ సీనియర్ నాయుకుడు అక్రమాని రామునాయుడు, వై ఎస్ ఆర్ భీమా అందజేశారు. ఈ కార్యక్రమం లో భీమిలి పట్టణం వై ఎస్ ఆర్ సి పి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గుపిల్లి ప్రసాద్ సచివాలయం వెల్ఫేర్ డిపార్ట్మెంట్ చిన్నారావు మార్కెటింగ్ కమిటీ నెంబర్ తమ్మిన ఆంజనేయులు తమ్మిన నర్సింగ రావు. పిల్లా త్రినాథ్ లు పాల్గొన్నారు.

## టీచర్ భర్తకు రేషన్ కార్డుపై విచారణ

మాకవరపాలెం (విజయభాను న్యూస్) : ప్రభుత్వ టీచర్ భర్త అయిన మాకవరపాలెం ఉప సర్పంచ్ లాలం రాముకు రేషన్ కార్డు ఉందంటూ అందిన ఫిర్యాదుపై విచారణ చేపట్టి చర్యలు తీసుకుంటామని మాకవరపాలెం తహశీల్దార్ రాణీఅమ్మాజి తెలిపారు. రాము భార్య పశ్చిమగోదావరి జిల్లాలో టీచర్‌గా పని చేస్తుందని, రాము ఇక్కడి రేషన్ కార్డు ఉన్నట్టు మండల కేంద్రానికి చెందిన లాలం వరహాలబాబు ఫిర్యాదు చేశారని చెప్పారు. దీనిపై విచారణ చేసి చర్యలు తీసుకుంటామన్నారు.



**శ్రీ స్వామి వివేకానంద అనాథ ఆశ్రమంనకు, పది రోజుల క్రిందట కోటవీధి ముస్లింలు ఒక వృద్ధురాలిని, వివేకానంద వృద్ధాశ్రమం కు అప్పగించారు. బండి కాసుల అమ్మ అనే వృద్ధురాలు, యారాడ ప్రాంతానికి చెందినది. గురువారం ఆమె కుమారుడు, బండి సురేష్ కుమార్ వృద్ధ ఆశ్రమంనకు వచ్చి సంస్థ వారికి చెప్పి ఆమె తల్లిని తీసుకు వెళ్లడం జరిగింది.**

## నేడు పలు ప్రాంతాల్లో విద్యుత్ కు అంతరాయం

### విజయభాను ప్రతినిథితో ఎఇ శేషసాయి

పరవాడ:నేడు పలు ప్రాంతాల్లో విద్యుత్ కు అంతరాయం ఏర్పాడుతుంది అని జెఎన్ పిసి పార్మాడి3ఎఇ మరియు పరవాడ సెక్షన్ ఎఈ శేషసాయి తెలిపారు, పరవాడ మండలం వాడ చీపురుపల్లి ప్రాంతవిధ్యుత్ వినియెగదారులకు నేడు ఊటగెడ్డ జంక్షన్ నుండి పోలిరెడ్డివానిపాలెం సబ్ స్టేషన్ వరకు 33కెవి విధ్యూత్ పోల్స్ వెయుటకోరకు ఉదయం 10 గంటలనుండి సాయంత్రం 3గంటలవరకు విధ్యుత్ సరపరా నిలిపివేయబడుతుంది అని తెలిపారు.

## నారాలోకేష్ ను కలిసిన గండి బాబ్జి




పరవాడ (విజయభాను న్యూస్) : తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ విశాఖపట్నం పర్యటనకు విచ్చేసిన సందర్భంగాఅయన్ని విశాఖ దక్షిణ నియుజకవర్గ టీడిపి ఇంచార్జ్ గండి బాబ్జి మర్యాదపూర్వకంగా కలిసి ఘన స్వాగతం పలికారు. ఈసందర్భంగా నియోజకవర్గంలో గల పలు సమస్యలును అయనకు వివరించారు. ఈ కార్యక్రమంలో గండి రవి కుమార్ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## రాష్ట్రయ గో సేవా సంఘ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమితులైన కొప్పల రామ్ కుమార్



విశాఖపట్నం, (విజయభాను న్యూస్) :రాష్ట్రయ గో సేవా సంఘ్ ( ఆర్ జి ఎస్ ఎస్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొప్పల రామ్ కుమార్ ను నియ మితులయ్యారు, రామ్ కుమార్ మాట్లాడుతూ గోసంవర్ధన్ మరియు రాష్ట్రీయ గో సేవా సంఘం యొక్క సంస్థాగత పనితో రాష్ట్రంలోని ఆవు భక్తులను అనుసంధా నించడం ద్వారా ఈ పవిత్ర కార్యాన్ని ముందుకు తీసుకు వెళతానని, ఆర్ జి ఎస్ ఎస్ నియమ నిబంధనలను అమలు చేస్తానని, రాష్ట్రీయ గో సేవా సంఘ్ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు, ముందుగా ఆర్ జి ఎస్ ఎస్ అధ్యక్షులు పెనుగొండ రామచంద్ర రావు కు, జాతీయ ఉపాధ్యక్షుడు శ్రీ జగ్గారపు శ్రీనివాస్ కి ధన్యవాదాలు తెలిపారు.

## చిలకలగడ్డ అంగన్వాడీ కేంద్రంలో అంగన్వాడీ కార్యకర్తలకు పూర్వ ప్రారంభ పిల్లల సంరక్షణ మరియు విద్య శిక్షణ కార్యక్రమం



అనంతగిరి (విజయభాను న్యూస్) : అనంతగిరి మండలం లో గల చిలకల గెడ్డ , గుమ్మ కోట, మరియు కాశీపట్నం అంగన్వాడి సెక్టార్ లకు రెండు రోజుల నుండి ఇ . సి. సి .ఈ. (పూర్వ ప్రారంభ పిల్లల సంరక్షణ మరియు విద్య) అంగన్వాడీ కార్యకర్తలకు శిక్షణ కార్యక్రమం నిన్న చిలకలగేడలో నేడు కొత్తూరు లో జరిగింది. మండల సి.డి.పి.ఓ ఆనందరావు మాట్లాడుతూ అంగన్వాడి పిల్లలందరికీ పూర్వ ప్రాథమిక విద్య(పి.పిప్రీ ప్రైమరీ- 1. ప్రీ ప్రైమరీ - 2 అనేదానిమీద ట్రైనింగ్ ఇస్తున్నామని అలాగే పిల్లలకు ఇంగ్లీషు మాధ్యమంలో కూడా బోధించడానికి శిక్షణ ఇస్తున్నామని అలాగే పిల్లలు సాంఘిక అభివృద్ధి, మానసిక అభివృద్ధి, శారీరక అభివృద్ధి, భాషాభివృద్ధి, వంటి అంశాలపై దృష్టి కేంద్రీకరించి ఈ యొక్క శిక్షణ కార్యక్రమం ఇస్తున్నామని తెలియపరిచారు. మొదట శిశువు పుట్టిన వెంటనే అంగన్వాడీ కేంద్రాల ద్వారా పోషకాహారం తీసుకుంటూ విద్యను అభ్యసించడం ద్వారా మొదటి గురువు అంగన్వాడీ కార్యకర్త అవుతుందని ప్రతి ఒక్క కార్యకర్త పిల్లల పై ప్రత్యేక దృష్టి సారించి సృజనాత్మకత, ఏకాగ్రతతో పనిచేయాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో మూడు సెక్టార్ లకు సంబంధించిన అంగన్వాడి సూపర్వైజర్లు రాములమ్మ, జ్యోతి ,వెంకట్లక్ష్మి అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

## నాటుసారాయి అమ్మినా తయారు చేసినా చట్టపరంగా చర్యలు ఉంటాయి

### కె.రాము, ఎస్ఐ, అనంతగిరి







అనంతగిరి (విజయభాను న్యూస్) : పోలీస్ స్టేషన్ ఎస్ఐ రాము ఉత్తర్వుల మేరకు కానిస్టేబుల్ గురు, హెూంగార్డ్ రాము, మరియు మహిళా పోలీస్ శెట్టి శిరిష గార్లు, లుంగపర్తి పంచాయతీ సర్పంచ్ జన్ని సన్యసిదొర అధ్వర్యంలో

లుంగపర్తి పంచాయతీ పరిధిలో గల గ్రామాలకు పర్యటించి నాటు సారాయి గురించి రైడ్ చేసి సారాయి బట్టిలకు వెళ్లి సుమారు 180 లీటర్ నాటు సారాయి, మరియు సుమారు 1000 లీటర్ పులుపు ధ్వంసం చేసి, నాటు సారాయి వండే వ్యక్తులకు ఇకపై నాటుసారయి తయారు చెయ్యడం, మరియు రవాణా చెయ్యడం, నాటు సారా అమ్మడం, త్రాగడం, చట్టప్రకారం నేరం.

కనుక పైన తెలిపిన ప్రకారం...

ఎవరైనా నేరానికి పాల్పడితే చట్ట ప్రకారం అరెస్టు చేసి, 2 లక్ష ల రూపాయలు జరిమానం విధించి, 8 యేళ్లు జైలు శిక్ష కొరకు సెంట్రల్ జైలుకి పంపిస్తామని హెచ్చరించి పోలీస్ నోటీసు ఇవ్వడం అయినది.

## జనసేన క్రియాశీల సభ్యత్వ నమోదు



సభ్యత్వ నమోదు కార్యక్రమం

కొయ్యూరు (విజయభాను న్యూస్) : జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ ఆదేశాల మేరకు పవన్ కళ్యాణ్ అభిమానులకు, కార్యకర్తలకు క్రియాశీల సభ్యత్వం చేసుకొనుటకు గురువారం కొయ్యూరు మండలం రాజేంద్రపాలెం సెగ్గ భావనసాయి నివాసంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కొయ్యూరు మండల జనసేన నాయకులు, కార్యకర్తలు బైక్ ర్యాలి నిర్వహించి, పవన్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనసేన కార్యకర్తలు, అభివానులు, క్రియాశీలక సభ్యత్వం పొందిన ప్రతిఒక్క కార్యకర్త ప్రమాదానికి గురై మరణిస్తే వెంటనే రూ.5లక్షల ప్రమాదభీమా కల్పించి, గాయలుపాలై ఆసుపత్రిలో చేరినవారికి రూ. 50వేలు ఇవ్వడానికి తమ పార్టీ కల్పించినందుకు పార్టీ అధినేత పవన్‌కు వారంతా కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో సాగిన. బుజ్జిబాబు, సెగ్గె. సాయిభావనజ్యోతి, గూడెం లక్ష్మణరావు, గోకిరి. శ్రీనివాస్, వాసం. సాయి, నాగార్జున, సిద్దు, రాజేష్, నాగేశ్వరరావు, పలువురు కార్య కర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## చీడిగుమ్మల గ్రామంలో పొలంబడి కార్యక్రమం

గొలుగొండ (విజయభాను న్యూస్) : గొలుగొండ మండలం చీడిగుమ్మల గ్రామంలో వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో మినుము పంటలపై పొలంబడి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయాధికారి మధుసూధనరావు మాట్లాడుతూ ప్రతీ రైతు తాను వేసిన పంటను రైతు భరోసా కేంద్రంలో పంట నమోదు చేయించుకోవాలని తెలిపారు. డిఆర్‌సి ఏడిఎ శ్రీనివాస్ మాట్లాడుతూ మినుము పంటలో సస్యరక్షణ పద్ధతులు, పంట అధిక దిగుబడి తీసుకోవాల్సిన మెళుకువలు రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో రైతులు, వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీ డిజిటల్ సభ్యత నమోదు అవగాహన సదస్సు



అరకులోయ (విజయభానున్యూస్) : ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అరకు పార్లమెంట్ డిస్ట్రిక్ట్ ఇన్చార్జ్ పాచిపెంట శాంతకుమారి.ఆదేశాల మేరకు బుధవారం అరకు వేలి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల కార్యవర్గ సమావేశం నిర్వహించరు . ఇందులో భాగంగా అరకు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ పునర్ నిర్మాణంలో క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతానికి చిత్తశుద్ధితో కార్యకర్తలు నాయకులు కష్టపడి క్రియాశీలక పాత్ర పోషించాలని, కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణం లో కార్యకర్తలు ప్రజలు భాగస్వాములు కావాలని, అరకు కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి శెట్టి భగత్ రాం. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈనెల 21 సోమవారం రోజున కేంద్ర రాష్ట్ర కాంగ్రెస్ కమిటీల ఆధ్వర్యంలో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ డిజిటల్ సభ్యత నమోదు అవగాహన కార్యక్రమంను దిగ్విజయంగా జయప్రదం చేసినందుకు, కష్టపడిన పార్టీ శ్రేణులకు పాల్గొన్న ప్రతి ఒక్కరికి అభినందనలు తెలిపారు.

ఇదేవిధంగా కాంగ్రెస్ పార్టీ డిజిటల్ సభ్యత్వం నమోదు, క్షేత్రస్థాయిలో అత్యధికంగా ఆకర్షించి నమోదు చేసుకునేలా ప్రజల ఆలోచనలకు అనుగుణంగా కాంగ్రెస్ పార్టీ యొక్క కార్యచరణ విధివిధానాలను ప్రజలకు వర్ణిస్తూ దేశంలో నేటి ప్రభుత్వాలు పార్టీల ప్రజా వ్యతిరేక విధానాలను వైఫల్యాలను ప్రజలకు అర్థమయ్యేలా వివరించాలని, రాష్ట్ర ప్రజలకు కాంగ్రెస్ పార్టీపై నమ్మకం కలిగేలా కష్టపడి కృషి చేయాలన్నారు. 2024 కు గెలవడమే ప్రథమ మన లక్ష్యమని, అందుకు క్రమశిక్షణ, అంకితభావంతో పనిచేయాలనీ అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాచిపెంట చిన్నస్వామి అరకు కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి శెట్టి భగత్ రాం అనంతగిరి మండల అధ్యక్షుడు పంచాడి కృష్ణ జన్నీ బాబురావు మొస్య ప్రేమ్ కుమార్, హుకుంపేట యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సిదేరి లింగన్న డుంబ్రిగుడా మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గొల్లోరి మధ్నురావు అరకు వేలి మహిళా మండల ప్రధాన కార్యదర్శి పెట్టెలి పద్మ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యువకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు, గిరిజన ప్రజలు, తదితరులు పాల్గొనడం జరిగింది.

# చలో ఆంధ్ర యూనివర్సిటీ పోస్టర్ ఆవిష్కరించిన టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్



మద్దిలపాలెం (విజయభాను న్యూస్) : ఆంధ్ర యూనివర్సిటీ అరాచక మరియు అప్రజాస్వామిక పాలనకు వ్యతిరేకంగా మార్చి 3న తలపెట్టిన 'చలో ఆంధ్ర యూనివర్సిటీ ' కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ ను తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ గారు ఆవిష్కరించారు. ఆంధ్ర యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య ప్రసాద్ రెడ్డి ని తక్షణమే రీకాల్ చేయాలని అఖిలపక్షం తలపెట్టిన చలో ఆంధ్ర యూనివర్సిటీ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ తరఫున పూర్తి మద్దతు ఉంటుందని తెలియజేశారు. కార్యక్రమంలో మాజీ హెూంమంత్రి నిమ్మకాయల చినరాజప్ప, మాజీ మంత్రి కిడారి శ్రవణ్ కుమార్, ఎమ్మెల్సీ దువ్వారపురామారావు ,తెలుగుదేశం పార్టీ విశాఖ జిల్లా పార్లమెంటరీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్, ఏపీ టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఎం.వి.ప్రణవ్ గోపాల్, జీవీఎంసీ ఫ్లోర్ లీడర్ పీలా శ్రీనివాస్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఆరేటి మహేష్, విశాఖ టీఎన్ఎస్ఎఫ్ పార్లమెంటరీ అధ్యక్షుడు ఎస్.రతన్ కాంత్ తదితరులు పాల్గొన్నారు.

# వీఆర్ఏలు రిలే నిరాహార దీక్షకు టీడీపీ సంపూర్ణ మద్దతు

## టీడీపీ మండలపార్టీ ప్రెసిడెంట్ వియ్యపు చిన్నా



పరవాడ (విజయభాను న్యూస్): గ్రామ రెవెన్యూ సహాయ సహాయకుల సంఘం పరవాడ మండలంలొ 23 మంది వీఆర్ఏలు గూరువారంనాటికి 17 రోజులు గా రిలే దీక్షలు జరుగుతున్నాయి .అయితే ఇప్పటివరకు ఈ వైఎస్ఆర్ సిపి ప్రభుత్వం వాళ్ళు వాళ్ల వైపు కనీసం చూడకుండా పట్టించుకునే నాధడు లేకుండా పోయారు అని టిడిపి మండలపార్టి అద్యక్షులు వియ్యపుచిన్నా అన్నారు.విఆర్ ఎలు చేస్తున్న దీక్షకు టిడీపి శ్రేణులు గురువారం సంఘీభావం తెలియపరిచారు, ఈ సందర్భంగా వాళ్ళు మాట్లడుతూ విఆర్ ఎలు కి మన ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పాదయాత్రలో ఇచ్చిన హామీలు మూడు సంవత్సరాల అవుతున్న సరే పట్టించుకోకుండా కాలం గడిపేస్తున్నారు అన్నారు. ఈ ముఖ్యమంత్రి అబద్ధాలు చెప్పి మాయమాటలు చెప్పి ప్రజలను ఉద్యోగస్తులు ను మోస పూరితమైన హామీలిచ్చి అధికారంలోకి వచ్చారు అని ఎద్దేవాచేసారు.ఇప్పుడు ఆంధ్రప్రదేశ్లో ఉన్న ప్రజల పరిస్థితి కానీ ఉద్యోగస్తుల పరిస్థితి కానీ దిక్కుతోచని స్థితిలో ఉంది అన్నారు. వ్యవస్థ అంతా నిర్వీర్యం అయిపోయింది అన్నారు. వి ఆర్ ఎల్ డిమాండ్స్ కనీస వేతనం ఇరవై ఒక్క వెయ్యి రూపాయలు ఇవ్వాలిఅని, అర్హత కలిగిన వీఆర్ఏలకు విఆర్వో గా ప్రమోషన్ ఇవ్వాలిఅని డీఏ లు తక్షణమే ఇవ్వాలి అని ప్రజా సంక్షేమ పథకాలన్నీ వీరికి కూడా మంజూరు చేయాలి అని మా తెలుగుదేశం పార్టీ తరుపున డిమాండ్ చేస్తున్నాము అన్నారు. ఈ కార్యక్రమం లో పైలా బుజ్జి (మండల తెలుగు దేశం పార్టీ నాయకులు)పైలా చిన్న ఆక్కు నాయుడు (మండల తెలుగు దేశం పార్టీ యువత అధ్యక్షులు) పైలా కృష్ణా , సంతోష్ కుమార్ (జిల్లావీఆర్ఏల సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్), నర్సింగ్ రావు వీఆర్ఏల సంఘం అధ్యక్షులు పరవాడ మండలం, బాబురావు, పి.లక్ష్మి, రాజు, వీఆర్ఏలు పాల్గొన్నారు.

# వంగవీటిని కలిసిన బొండా లీలాకృష్ణ



పరవాడ (విజయభాను న్యూస్) : విశాఖపట్నం మధురవాడలో వంగవీటి రాధాబాబుని విశాఖపట్నం వంగవీటి మిత్రమండలి యువజన నాయకుడు బోండా లీలా కృష్ణ మరియు బలిరెడ్డి సోమి నాయుడు మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ యొక్క కలయికలో విశాఖపట్నం యువతతో కలిసి చేపట్టబోయే భవిష్యత్ కార్యాచరణ గురించి చర్చించారు.అనంతరము వంగవీటిని దుశాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో వంగవీటీ అభిమానులు తథితర్లు పాల్గోన్నారు.

# స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఆకస్మిక తనిఖీ

## నడిమివలస మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల



అనంతగిరి (విజయభాను న్యూస్) : అనంతగిరి మండలం, కొండిబ పంచాయతీ, నడిమివలస గ్రామ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను పాఠశాల సముదాయాల ప్రధానోపాధ్యాయులు దురియా.కోటేశ్వరరావు ఆకస్మికతనికినిర్వహించారు.స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులుదురియా.కోగేశ్వరరావు పాఠశాల పర్యవేక్షణలో భాగంగా రికార్డ్, రిజిస్టర్స్ మరియు %ఖీూచీ% అమలు, మద్యహ్న భోజన పథక నిర్వహణ తీరు, విద్యార్థ య్నెక్క సామర్థ్యల స్థాయిను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేసారు. స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ కృత్యధార బోధన నిర్వహించాలి.అలాగే కనీస సామర్థ్యాలు సాధించాలని,సమయపాలన పాటించాలని, ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమం పటిష్ఠంగా అమలు చేయాలని సందర్భంగా నడిమివలస లిమండల పరిషత్ ప్రధానోపాధ్యాయులు శ్రీ. నరాజి. మల్లేశ్వర రావులి కు తెలియ జేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న పథక నిర్వాహకురాలు, రత్నమ్మ,సానిటేషన్ వర్కర్ అప్పలమ్మ,హెల్పర్ సుబ్బమ్మలి పాల్గొన్నారు.

# దివిస్ ఆధ్వర్యంలో అందుబాటు లోకి క్రీడా మైదానం



భీమునిపట్నం, (విజయభాను న్యూస్) : భీమిలి జెడ్పీటీసి గాడు వెంకట ప్పుడు కోరిన మేరకు దివీస్ వారి ఆర్థిక సహాయంతో భీమిలి డిగ్రీ కళాశాలలో ఉన్న ఖాళీ స్థలము మొత్తం చదును చేసి విద్యార్థుల క్రీడలకు అనువుగా తీర్చి దిద్దేందుకు గురువారం పనులు ప్రారంభించారు.

కళాశాల ప్రిన్సిపాల్ మంజుల మాట్లాడుతూ సుమారు ముప్పయి సంత్సరాల నుండి ఇక్కడ కాలేజీ ఉన్నప్పటి కీ నేడు ఫిజికల్ డైరెక్టర్ గౌరీ శంకర్ మరియు ఇతర సిబ్బంది యొక్క సమన్వంతో దివీస్ యాజమాన్యం వారి ఆర్థిక సహాయంతో మూడు లక్షల తో ప్లే గ్రౌండ్ ను చదును చేయుటకు ముందుకు వచ్చిన దివీస్ యాజమాన్యానికి ధన్యవాదాలు తెలిపారు.దివీస్ యాజమాన్య డైరెక్టర్ మధు సూదనరావు దివి మాట్లాడుతూ విద్యార్థులకు కావలసిన అవసరాలకు అనుగుణంగా గ్రౌండ్ ను అన్ని విదాలుగా తీర్చి దిద్ది డానికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని ఇందుకు గాను మూడు లక్షలు ఖర్చు అవ్వొచ్చు అని అంచనా చేసి నట్టు తెలిపారు.ఈ కార్య క్రమం లో కాలేజీ యాజమాన్యం భీమిలి మండల యువజన నాయుకులు మరియు డి ఎస్ ఆర్ మేనేజర్ డి. సురేష్ కుమార్ ప్రతి నిధులు అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# 'అప్పుస్మా' క్యాలెండర్ లను, డైరీలను ఆవిష్కరించిన డీఈఓ



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ అన్-ఎయిడెడ్ స్కూల్స్ మేనేజ్ మెంట్ అసోసియేషన్ (అపుస్మా) 2022 వ సంవత్సరం క్యాలెండర్లను, డైరీలను జిల్లా విద్యాశాఖ అధికారిణి (డీఈఓ) ఎల్.చంద్రకళ గురు వారం తమ కార్యాలయంలో ఆవిష్క రించారు. "అపుస్మా" జిల్లా అధ్యక్షులు, మరియు రాష్ట్ర కోశాధికారి ఎం.వి.రావు ఆధ్వర్యంలో జరిగిన ఆవిష్కరణలో డీఈఓ చంద్రకళ మాట్లాడుతూ క్యాలెండర్లను, డైరీలను "అపుస్మా" ముద్రించడం గర్వించదగ్గ విషయమని అన్నారు. ఇదిలా ఉండగా ప్రైవేటు పాఠశాల సమస్యలపై ఎం.వి.రావు డీఈఓ చంద్రకళకు వినతి పత్రం అందజేశారు. డీఈఓ సానుకూలంగా స్పందించి అన్ని విధాలా సహాయ, సహకారాలు అందిస్తామన్నారు. పాఠ శాలల యాజమాన్యాలు విద్యార్థుల హాజరుకు సంబంధించిన "యాప్" విని యోగించి నమోదు చేయా లని చెప్పారు. దీనిని అనుసరించి అమ్మఒడి పథకం అమలు చేస్తామన్నారు. ఈ కార్య క్రమాలలో డిప్యూటీ డీఈఓ ప్రేమ్ కుమార్, డీసీఈబీ కార్యదర్శి కృష్ణకుమార్, "అపుస్మా" జిల్లా కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్, కోశాధికారి ఎం.వి.వి. సత్య నారాయణ, కార్యవర్గ సభ్యులు టి.సూరి బాబు, బాబురావు తదితర సభ్యులు పాల్గొన్నారు.



# యాక్షడెంట్ కు గురైన కాసులమ్మ కు పరామర్శ

## కేజీహెచ్ కు తరలింపు

## దారెల సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి



పాడేరు. (విజయ భాను) : ముంచంగి పుట్టు మండలం మారు మూల బుసుపుట్టు పంచాయితీ పరిధిలో గల సంతవిధి గ్రామానికి చెందిన పాంగి కాసు లమ్మ ముంచం గిపుట్టు వస్తుండగా ముంచం గిపుట్టు జూనియర్ కాలేజి అవరణంలో బైక్ వెనకాల కూర్చొని వస్తుం డగా వెనకాల పడి పోవడంతో ముంచంగి పుట్టు హాస్పిటల్ కు తరలిం చారు కుడికాలు విరగటంతో పాడేరు ప్రభుత్వ జిల్లా హాస్పిటల్ కు పంపించారు కుటుంబ సభ్యులు దారెల సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి కి విషయం తెలియ పరచగా హుటహుటీన హాస్పిటల్ చేరుకుని కాసులమ్మను పరామర్శించి ధైర్యంగా ఉండాలని భరోసా ఇచ్చారు ఆత్మస్థైర్యాన్ని నింపారు అనంతరం వైద్యులు కేజీహెచ్ విశాఖ వేళ్ళని సూచించగా సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి ఐటీడీఏ పీవో తో మాట్లాడి అంబులెన్స్ ఏర్పాటు చేసి కేజీహెచ్ విశాఖ కు తరలించారు కాసులమ్మ ఏ అవసరం వచ్చినా తనకు ఫోన్ చేయాలని మెరుగైన వైద్యం కోసం కేజీహెచ్ వైద్యులతో మాట్లాడతాననీ భరోసా ఇచ్చారు. సర్పంచ్ వెంట టీడీపీ అరకు నియోజకవర్గ ఐటీడీపీ కో కన్వీనర్ శివ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# వార్డు సమస్యలపై కమిషనర్‌కు వినతిపత్రం అందజేసిన

## జివియంసి 35వవార్డు కార్పొరేటర్ విల్లూరి భాస్కరరవు



అక్కయ్యపాలెం (విజయభాను న్యూస్): వార్డు ప్రజలు అత్యధిక ప్రజాభిమానంతో గెలిపించిన జీవీఎంసీ 35 వ వార్డు కార్పొరేటర్ విల్లూరి భాస్కరరావు తనను గెలిపించిన ప్రజలకోసం నిరంతరం తపనపడుతున్నారు. గురువారం వార్డు సమస్యలపై జీవీఎంసీ నగర కమిషనర్ ను అయన ఛాంబర్ లో కలిసి వార్డులో సమస్యలపై చర్చించారు. దశాబ్దాల చరిత్ర కలిగిన పూర్ణ మార్కెట్ ఆధునీకరించి అత్యాధునిక వసతులు కల్పించాలని కోరారు.లక్ష్మీ నగర్ ప్రాంతంలో నివసిస్తున్న175 కుటుంబాలు అనేక ఇబ్బందుల నెదుర్కొంటు న్నాయని ఆ గృహాలకు మరమ్మతులు చేసి ఆధునీకరించి 175 కుటుంబాల్లో వెలుగు నింపాలని కోరారు. ఈ మేరకు కమిషనర్ లక్ష్మి షా కు వినతిపత్రం అందచేశారు. స్పందించిన కమిషనర్ సానుకూలంగా నిర్ణయం తీసుకుంటా మని విల్లూరికి హామీ ఇచ్చారు.

## ఆంధ్ర మహిళ అంధుల క్రికెట్ టోర్ని కి నేత్ర విద్యాలయం విద్యార్థులు ఎంపిక




భీమునిపట్నం (విజయభాను న్యూస్) : త్వరలో జరగనున్న ఆంధ్ర మహిళా అంధుల క్రికెట్ టోర్ని కి భీమిలి బీచ్ రోడ్ వద్ద గల వారిజాశ్రమం నేత్ర విద్యాలయ విద్యార్దినులు ఎంపికయ్యారు.ఈ సందర్భంగా నేత్ర విద్యాలయం అధ్యక్షులు పి ఎస్ ఎన్ రాజు గురు వారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొంటూ అనంతపురంలో ఈ నెల 14 నుండి 19 వరకు జరిగిన క్రికెట్ క్రీడాకారుల ఎంపికలోవివిధ జిల్లాల నుండి 27 మంది క్రీడాకారులు పాల్గొనగా వారిలో 14 మంది ఎంపికయ్యారని ఆయన పేర్కొన్నారు. వీరిలో తమ నేత్ర విద్యాలయం నుండి 10 మంది విద్యార్థులు ఉండడం చాలా గర్వకారణమని ఆయన పేర్కొన్నారు.వీరు ఫిబ్రవరి 28 నుండి మార్చి 5 వరకు బెంగుళూరులో జరగనున్న జాతీయ మహిళా టి- 20 టోర్ని నిమిత్తం గురువారం బయలు దేరుతున్నారని తెలిపారు. ఈ సందర్భం గా విద్యార్థినులను విద్యాలయం ఆవరణలో ఉపాధ్యాయులు స్థానికులు అభినం దించారు.

## నామకరణంకు హాజరైన ఎంపీ మాధవి



కొయ్యూరు (విజయభాను న్యూస్) : గురువారం అరకు వ్యాలీ మండలం సుంకరమెట్ట గ్రామంలో జరిగిన అరకు వ్యాలీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొర్ర గాసి మనవరాల పావని నామకరణం కార్యక్రమానికి అరకు పార్లమెంట్ సభ్యులు గొడ్డేటి మాధవి, అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ హాజరై ఆశీర్వదించారు. కొంత సేపు గిరిజన సాంప్రదాయ వాయిద్యం తుడుము మోగించి కార్యక్రమానికి విచ్చేసిన కుటుంబ సభ్యులను, నాయకులను, కార్యకర్తలను, అభిమానులను ఉత్తేజ పరిచారు.

# శ్రీవారి సన్నిధిలో సామాన్య భక్తులకే అందలం



ఇలాంటి శిక్ష అనుభవిస్తున్న వారు ఇకనైనా తెలివి తెచ్చుకోవాలని సూచించారు. తమ పాలక మండలి సామాన్య భక్తులకు ఇబ్బంది కలిగించే నిర్ణయాలు ఎటువంటి పరిస్థితుల్లో కూడా తీసుకోదని ఆయన స్పష్టం చేశారు. భక్తులకు మేలు చేసే సద్విమర్శలని తాము ఎప్పుడూ స్వాగతిస్తామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం హిందూ వ్యతిరేకి అని ప్రజల్లో అభిప్రాయం కల్పించేందుకు జరుగుతున్న రాజకీయ కుట్రను భక్తులు గ్రహించాలని ఆయన కోరారు. తాను, సభ్యులు పాలక మండలి సమావేశంలో మాట్లాడిన మాటలను సాంకేతిక పరిజ్ఞానంతో వారికి కావాల్సిన విధంగా ఎడిట్ చేసి సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేస్తున్న వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

### ఇదీ వాస్తవం...

ఆర్జిత సేవా టికెట్ల ధరల పెంపుపై చాలాకాలంగా చర్చ జరుగుతోందన్నారు. సేవాటికెట్లు పరిమితంగా ఉండగా, సిఫారసు లేఖలు మాత్రం అంతకంతకూ పెరుగుతున్నాయని చైర్మన్ సుబ్బారెడ్డి తెలిపారు. సిఫారసులను తగ్గించేందుకు విచక్షణ కోటాలో ఉన్న సేవా టికెట్ల ధరలను పెంచితే ఎలా ఉంటుందనే విషయంపై చర్చ మాత్రమే జరిగిందని, ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని వివరించారు. సామాన్యులకు కేటాయించే ఆర్జిత సేవాటికెట్ల ధరల పెంచాలనే ఆలోచనే తమకులేదన్నారు. వి ఐ పిల ప్రయోజనాలను కాపాడి సామాన్య భక్తుల ప్రయోజనాలను దెబ్బతీయాలనుకుంటున్న వారే ఈ దుష్ప్రచారం చేస్తున్నారని ఆయన చెప్పారు.

### ఈకార్యక్రమాలు కనిపించలేదా ?

రెండున్నరేళ్ల నుండి టిటిడి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున హిందూ ధర్మప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఛైర్మన్ తెలిపారు. విమర్శకులకు ఇవేవీ కనిపించలేదా అని సుబ్బారెడ్డి ప్రశ్నించారు. శ్రీవేంకటేశ్వర ఆలయ నిర్మాణ ట్రస్టు (శ్రీవాణి) ద్వారా ఎస్సి, ఎస్టి, బిసి, మత్స్యకార ప్రాంతాల్లో ఇప్పటికే మొదటి విడతగా రెండు తెలుగు రాష్ట్రాల్లో 502 శ్రీవారి ఆలయాలు నిర్మించామన్నారు. రెండో విడతగా దాదాపు 1100 ఆలయాల నిర్మాణం, అభివృద్ధి, జీర్ణోద్ధరణ పనులకు కోట్లాది రూపాయలు ఖర్చు పెట్టబోతున్నామన్నారు. ఇందులో ఇప్పటికే కొన్ని పనులు జరుగుతున్నాయని వెల్లడించారు. జీవితకాలంలో ఒక్కసారైనా శ్రీ వేంకటేశ్వరస్వామివారి దర్శనం చేసుకోలేని పేదవర్గాల వారిని ఆహ్వానించి ఉచితంగా శ్రీవారి దర్శనం చేయిస్తున్నామన్నారు. శ్రీవారి బ్రహ్మోత్సవాల సందర్భంగా 2021 అక్టోబరు 7 నుండి 14వ తేదీ వరకు దాదాపు 7500 మందికి బ్రహ్మోత్సవ దర్శన భాగ్యం కల్పించామని చైర్మన్ వివరించారు. వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకుని జనవరి 13 నుండి 20వతేదీ వరకు దాదాపు 7 వేల మందికి వైకుంఠ ద్వార దర్శనం కల్పించామని తెలిపారు.

శ్రీవారి వైభవాన్ని వ్యాప్తి చేసేందుకు భక్తులతో శ్రీ వేంకటేశ్వర నామకోటి రాయించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయన్నారు. జమ్మూలో శ్రీవారి ఆలయ నిర్మాణానికి భూమి పూజ నిర్వహించి పనులు ప్రారంభించామని, భువనేశ్వర్, చెన్నై, ఊలందూర్‌పేట, సీతంపేట, అమరావతి, రంపచోడవరంలో ఆలయాల నిర్మాణ పనులు వివిధ దశల్లో ఉన్నాయని తెలియజేశారు. విశాఖపట్నంలో నిర్మాణం పూర్తయిన శ్రీవేంకటేశ్వరస్వామివారి ఆలయాన్ని త్వరలో ప్రారంభిస్తామన్నారు.

ముఖ్యమంత్రివర్యులు వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశంతో దేశవ్యాప్తంగా గుడికో గోమాత కార్యక్రమం ప్రారంభించామని, ఇప్పటివరకు పలు ఆలయాలకు ఆవులు, దూడలు అందించామని తెలిపారు. తిరుమలకు వెళ్లే భక్తులు గోమాతను దర్శించుకున్నాకే శ్రీవారిని దర్శించుకోవాలనే ఉద్దేశంతో తిరుమలకు నడకదారిలోనూ, వాహనాల్లోనూ వెళ్లే భక్తుల కోసం అలిపిరి శ్రీవారి పాదాల చెంత శ్రీవేంకటేశ్వర సప్తగోప్రదక్షిణ మందిర సముదాయం ప్రారంభించామన్నారు.

టిటిడి ఆధ్వర్యంలో తిరుపతి మహతి కళాక్షేత్రంలో గతేడాది అక్టోబరు 30, 31వ తేదీల్లో జాతీయ గో మహాసమ్మేళనం నిర్వహించామన్నారు. ఈ సమ్మేళనానికి దేశవ్యాప్తంగా ఉన్న ప్రముఖ పీఠాలు, మఠాధిపతులు, గోసంరక్షణశాలల నిర్వాహకులు, గోప్రేమికులు, గో ఆధారిత వ్యవసాయం చేస్తున్న రైతులు హాజరయ్యారని ఆయన చెప్పారు. గోవును జాతీయ ప్రాణిగా ప్రకటించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ సమ్మేళనం తీర్మానం చేయడం హిందూ ధర్మ వ్యతిరేక చర్యా? అని నిలదీశారు.

తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయం, తిరుపతి శ్రీ గోవిందరాజ స్వామివారి ఆలయం, శ్రీకపిలేశ్వరాలయం, శ్రీనివాస మంగాపురంలోని శ్రీ కల్యాణ వేంకటేశ్వర స్వామివారి ఆలయాల్లో గోపూజ ప్రారంభించామని ఆయన తెలిపారు. భక్తులు ఈ ఆలయాల్లో గోపూజ చేసుకునే ఏర్పాట్లు చేశామని, అదేవిధంగా, టిటిడి అనుబంధ ఆలయాల్లో వేదాశీర్వచనం ప్రారంభించామని తెలిపారు.

ప్రపంచమానవాళికి ఆయురారోగ్యాలు ప్రసాదించాలని శ్రీవారిని ప్రార్థిస్తూ తిరుమల నాదనీరాజనం వేదికపై నిరంతరంగా పారాయణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు చెప్పారు. హైందవ సాంప్రదాయాల పట్ల, సనాతన ధర్మం పట్ల యువతలో అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో ఆయా మాసాలకు సంబంధించిన విశేష కార్యక్రమాలను ఎస్వీబీసీ ద్వారా ప్రసారం చేస్తున్నామని వివరించారు. విరాటపర్వం, ఆదిపర్వం లాంటి విశేష కార్యక్రమాలను మొదటిసారిగా నిర్వహించడం జరిగిందని, తద్వారా కోట్లాది మంది భక్తులు పరవశించిపోయారని చెప్పారు. ప్రజల్లో భక్తితత్వాన్ని పెంపొందించేందుకు, హిందూ ధర్మాన్ని పరిరక్షించేందుకు ఎస్వీబీసీ హిందీ, కన్నడ ఛానళ్లను 2021, అక్టోబరు 11న ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి చేతులమీదుగా ప్రారంభించామని తెలిపారు. ప్రస్తుతం ఎస్వీబీసీలో నాలుగు భాషల్లో శ్రీ వేంకటేశ్వర స్వామివారి సేవలు, ఉత్సవాలు, విశేష కార్యక్రమాలను ప్రసారం చేయడం జరుగుతోందని వివరించారు.

ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు చిన్నపిల్లలకు పుట్టుకతో వచ్చే గుండె సంబంధిత సమస్యలను శస్త్రచికిత్సల ద్వారా సరిచేసేందుకు 2021, అక్టోబరు 11న శ్రీ పద్మావతి చిన్నపిల్లల హృదయాలయంను ప్రారంభించామని ఆయన వివరించారు. పేద కుటుంబాల వారికి ఈ ఆసుపత్రి ఎంతో ఆసరాగా నిలుస్తోంది. ఇప్పటివరకు 100 శస్త్రచికిత్సలు జరిగాయనీ, వీటిలో 50 శాతానికి పైగా ఓపెన్ హార్ట్ సర్జరీలు కాగా మిగతావి క్యాథ్ ల్యాబ్ ద్వారా చేశారని ఆయన చెప్పారు. మరో అడుగు ముందుకేసి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణానికి స్థలసేకరణ పూర్తి చేశామని, ఇందుకు సంబంధించిన డిపిఆర్, డిజైన్లు ఖరారు చేశామని చైర్మన్ చెప్పారు.

మహిళల ప్రసూతి కాన్పు సమయంలో జరిగిన ప్రమాదాల వల్ల ఏర్పడిన సెరిబ్రల్ పాల్సీతో బాధపడే చిన్నపిల్లలకు బర్డ్ ఆసుపత్రిలో తగిన వైద్యం, శిక్షణ అందించి వారిని పూర్తిస్థాయి వికాసవంతులుగా మార్చేందుకు చర్యలు చేపడుతున్నామన్నారు. సనాతన హిందూ ధర్మ వ్యాప్తికి రాష్ట్ర ప్రభుత్వం, టీటీడీ పాలకమండలి కట్టుబడి ఉన్నామని, రాజకీయ ప్రయోజనాలు ఆశించి ఆరోపణలు చేసే వారి విమర్శలకు భయపడి ఈ కార్యక్రమాల అమలుపై వెనకడుగు వేసే ప్రసక్తే లేదని వైవి సుబ్బారెడ్డి చెప్పారు.

# సమన్వయంతోనే జిల్లా ప్రగతి సాధ్యం

## - జెడ్‌పి చైర్ పర్సన్ పిరియా విజయ -




శ్రీకాకుళం (విజయభాను న్యూస్) : అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో కలిసి పనిచేసినప్పుడే జిల్లా ప్రగతి సాధ్యపడుతుందని జిల్లా పరిషత్ చైర్ పర్సన్ పిరియా విజయ స్పష్టం చేశారు. జిల్లా అభివృద్దిలో ప్రతీ ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆమె ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో గురువారం జిల్లా పరిషత స్థాయి సంఘ సమావేశాలు జరిగాయి. తొలుత 6వ స్థాయి సంఘ సమావేశం జరుగగా, ఈ కార్యక్రమానికి సిరిపురపు జగన్మోహన్ రావు అధ్యక్షత వహించారు. జిల్లా పరిషత్ ముఖ్యకార్యనిర్వహణాధికారి బి.లక్ష్మీపతి పాల్గొన్నారు. ఎస్.సి కార్పొరేషన్ కార్యనిర్వాహక సంచాలకులు కె. రామారావు, బి.సి కార్పొరేషన్ కార్యనిర్వాహక సంచాలకులు గడ్డెమ్మ, మెప్మా పథక సంచాలకులు మరియు విభిన్న ప్రతిభావంతుల శాఖ ఇన్ చార్జ్ సహాయ సంచాలకులు యం.కిరణ్ కుమార్, నెడ్ క్యాప్ ఫీల్డ్ ఆఫీసర్ శాఖల్లో చేపడుతున్న కార్యక్రమాలను సభ్యులకు వివరించారు. అధ్యక్షులు స్వావలంబన యాప్ ద్వారా చేపట్టిన సర్వేపై ఆరా తీశారు. గ్రామ, మండల స్థాయిలో ఎవరు సర్వే నిర్వహిస్తున్నారని ప్రశ్నించగా, గ్రామ సచివాలయాలు వెల్ఫేర్ అసిస్టెంట్ల ద్వారా సర్వే నిర్వహిస్తున్నట్లు అధికారులు వివరించారు. వెంటనే అధ్యక్షులు సీతంపేట ఎంపీడీవోకి ఫోన్ చేసి స్వావలంబన యాప్ సర్వే పై ఆరా తీశారు. ఎంపీడీవో వెల్ఫేర్ అసిస్టెంట్ల ద్వారా సర్వే జరుగుతుందని తెలిపారు. నెట్ క్యాప్ ద్వారా రాయితీలు ఏమైనా చేస్తున్నారా అని అధ్యక్షులు అడుగగా నెట్ క్యాప్ ఫీల్డ్ ఆఫీసర్ లేదని వివరించారు. వెనుకబడిన తరగతుల సంక్షేమానికి సంబంధించి జగనన్న విద్యా దీవెన వసతి దీవెన అమలులో, బయోమెట్రిక్ అమలు లో ఏమైనా సాంకేతిక లోపాలు ఉన్నాయా అని అడుగగా అటువంటి లోపల ఏమీ లేవని వివరించారు. ఈ సమావేశానికి హాజరైన అధికారులందరూ అర్హులైన ప్రతి లబ్దిదారునికి ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు అందించాలన్నారు.

3వ స్థాయి సంఘం జిల్లా పరిషత్ ఉపాధ్యక్షులు పాలిన శ్రావణి అధ్యక్షతన మార్కెటింగ్ శాఖ, వ్యవసాయ శాఖ, భూసార సంరక్షణ, మత్స్య శాఖ ఎడి సత్యనారాయణ, పట్టు పరిశ్రమ శాఖ ఎడి అలజంగి సాల్మన్ రాజు, వ్యవసాయ శాఖ జెడి జె.శ్రీధర్, పశు సంవర్ధక శాఖ జెడి కె.కిషోర్, అటవీ శాఖ, తదితర శాఖల పై చర్చించారు. ఆయా శాఖల జిల్లా అధికారులు శాఖల్లో చేపడుతున్న వివిధ కార్యక్రమాలు గూర్చి సభ్యులకు వివరించారు. కార్యక్రమంలో అధ్యక్షులు మాట్లాడుతూ అధికారులు రైతులకు అందుబాటులో ఉండాలని, రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు విత్తనాలు ఎరువులు అందుబాటులో ఉంచాలన్నారు. అర్హులైన ప్రతి లబ్దిదారునికి ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు అందించాలన్నారు. హిరమండలం జడ్పిటిసి మాట్లాడుతూ వచ్చే సంవత్సరం రైతుల నుండి ధాన్యం కొనుగోలు ప్రక్రియ ముందుగా ప్రారంభించాలన్నారు.

2వ స్థాయి సంఘం జిల్లా పరిషత్ అధ్యక్షులు అధ్యక్షతన జరిగింది. ఖాదీ మరియు గ్రామీణ మండలి, గ్రామీణాభివృద్ధి సంస్థ గృహ నిర్మాణానికి సంబంధించి నిర్మాణాలపై సభ్యులకు ప్రాజెక్టు డ్కెరెక్టర్ గణపతిరావు వివరించారు. జగనన్న సంపూర్ణ గృహ హక్కు పథకంనకు ఉగాది వరకు సమయం ఉన్నందు వలన లబ్ధిదారులలో అవగాహన కల్పించాలని సభ్యులను ఆమె కోరారు. జిల్లా సహకార శాఖ అధికారి కె. మురళీకృష్ణ ప్రగతిని వివరించారు. ఉపాధి హామీ పథకం గూర్చి ఎ.పి.ఓ వివరించారు. గ్రామీణ పరిశ్రమల మండలి అధికారి ప్రగతిని వివరించారు. సమావేశంలో బూర్జ జెడ్.పి.టి.సి.బెజ్జిపూరం.రామారావు మాట్లాడుతూ కొత్తగా స్థలాలు కొనుక్కున్న వారికి ఇళ్ళ నిర్మాణానికి అనుమతులు ఇప్పించమని కోరగా పరిశీలించాలని పి.డి కి ఆమె సూచించారు. 4వ స్థాయి సంఘం చైర్మన్ అధ్యక్షతన నిర్వహించారు. జిల్లా విద్యాశాఖ ప్రగతిని విద్యా శాఖాధికారి బి. లింగేశ్వర్ రెడ్డి వివరించగా రంగస్థలం జడ్పిటిసి తొంపల సీతారాం మాట్లాడుతూ స్కూల్ లో మెర్జ్ చేయడం జరుగుతుందని. విద్యాశాఖ అధికారులు గ్రామాల్లో పాఠశాలలను పర్యటించాలని, మండల విద్యాశాఖ అధికారులతో సమావేశం నిర్వహించాలని ద్వారా సమస్యను పరిష్కరించగలమన్నారు. ఆమదాలవలస జడ్పీటీసీ బెండు గోవింద రావు మాట్లాడుతూ వంజంగి గ్రామం నాడు నేడు పరిధిలో లేదని నాడు నేడులో చేర్చాలని కోరారు. అధ్యక్షులు మాట్లాడుతూ పాఠశాలల్లో అమ్మాయిలకు అవగాహన కల్పించాలన్నారు, అందు నిమిత్తం గ్రామ సచివాలయం లో విధులు నిర్వహిస్తున్న మహిళా పోలీసులు వారానికి ఒక జడ్పిటిసి పాఠశాలను పర్యటించి విద్యార్థినిలకు అవగాహన కల్పించేలా చర్యలు చేపట్టాలన్నారు, అలాగే పాఠశాలల్లో టీచర్ల కొరత ఉందని అన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి జిల్లా కలెక్టర్ నోట్ సమర్పించి తదుపరి చర్యలు చేపడుతున్నామన్నారు. వైద్య ఆరోగ్య శాఖకు సంబంధించి అదనపు వైద్య ఆరోగ్య శాఖ అధికారి అనురాధ శాఖాపరంగా చేపట్టిన పనులను వివరించారు. కోటబొమ్మాళి జెడ్పిటిసి డి.వెంకట్రావు మాట్లాడుతూ 24 గంటల పి.హెచ్.సి ఉన్న సిబ్బంది ఎవరు అందుబాటులో ఉండటం లేదని తెలియజేశారు. అధ్యక్షులు మాట్లాడుతూ ఆకస్మిక తనిఖీలు నిర్వహించి తదుపరి చర్యలు చేపట్టాలన్నారు. అలాగే పాతపట్నం మండల పరిధిలో మారేడు కొండ మెలియాపుట్టిలలో కిడ్నీ సమస్యతో ప్రజలు అనారోగ్యానికి గురి అవుతున్నారని మారేడు కొండ మెలియాపుట్టిలలో డయాలసిస్ ఏర్పాటు చేయాలని సూచించారు. గిరిజన సంక్షేమ, వయోజన విద్య, ప్రోహిబిషన్ మరియు ఎక్సైజ్ శాఖ శాఖాపరంగా చేపట్టిన పనులు వివరించారు.


7వ స్థాయి సంఘ సమావేశం చైర్మన్ అధ్యక్షతన నిర్వహించారు. వంశధార ఎస్ఇ డోల తిరుమల రావు ప్రగతిని తెలియజేయగా సరుబుజ్జిలి మండలం జడ్పిటిసి సురవరం నాగేశ్వరరావు మాట్లాడుతూ కొత్తకోట మినీ రిజర్వాయర్ విస్తీర్ణం ఎంత, పూర్తిగా తగ్గిపోయిందని రిజర్వాయర్ వంశధార, నాగావళి ఏ ప్రాజెక్ట్ పరిధిలోకి వస్తుందో వివరించాలని కోరగా ఈ సంవత్సరం నుంచి వంశధార పరిధిలోకి వస్తుందని ఎస్.ఈ వివరించారు. జడ్పిటిసి దువ్వాడ వాణీ మాట్లాడుతూ కోటబొమ్మాళి అయికట్టు వంశధార నీరు అందించాలని, సాగునీటి కాలువలకు గుర్రపు డెక్క అధికంగా ఉందని నీరు ప్రవాహం లేదని గుర్రపు డెక్క తొలగించి కోరారు. పంచాయతీరాజ్ ఇ.ఇ. వీరంనాయుడు చేపట్టిన పనులు వివరించారు. అధ్యక్షులు మాట్లాడుతూ సభ్యులు తెలిపిన సమస్యలపై నివేదికలు తయారుచేసి సమర్పించ వలసినదిగా వంశధార ఎస్సీకి సూచించారు. 5వ స్థాయి సంఘం కోరం సభ్యులు హాజరుకానందున వాయిదా పడింది.

1వ స్థాయి సంఘ సమావేశ ఛైర్పర్సన్ అధ్యక్షతన.ప్రారంభమైంది. సమావేశంలో ఎ.పి.ఎస్.ఆర్.టి.సి, పి.ఆర్.ఓ చేపడుతున్న కార్యక్రమాలు వివరించగా రణస్థలం జడ్పిటిసి సభ్యులు టి. సీతారాం మాట్లాడుతూ ఎక్స్ప్రెస్ సర్వీసులు, పల్లెవెలుగు బస్సులు ఫ్లైఓవర్ పై నుండి వెళ్లి పోతున్నాయని తప్పక సర్వీస్ రోడ్డు పై నుంచి వెళ్లే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. రేపటినుండి చర్యలు చేపడుతామని పేర్కొన్నారు.

ఈ సమావేశంలో ఆయా స్థాయి సంఘాల జిల్లా ప్రజా పరిషత్ ప్రాదేశిక సభ్యులు, జిల్లా పరిషత్ సి.ఇ.ఓ లక్ష్మి పతి, వివిధ శాఖల అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర పథకాల అమలు బేష్

- కేంద్ర నిపుణుల బృందం ప్రశంస
- తన పార్టీ పనైపోయిందని లోకేష్ కి ఇప్పటికీ అర్ధం కావడం లేదు
- వాడుకొని వదిలేసే తెదేపా సిద్ధాంతాన్ని కొత్త బాణీలో చెప్పిన అచ్చెన్న
- ఉక్రెయిన్ లోని ఏపి విద్యార్దులతో నిరంతం సంప్రదింపులు
- సురక్షితంగా రప్పించాలని విదేశాంగ మంత్రికి సిఎం జగన్ లేఖ
- ట్విట్టర్ వేదికగా ఎంపీ(రాజ్యసభ) విజయసాయి రెడ్డి



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వివిధ పథకాలు, కార్యక్రమాలు క్షేత్ర స్థాయిలో వందకు వంద శాతం సమర్ధంగా అమలవుతున్నాయని కేంద్ర నిపుణుల కమిటీ బృందం ప్రశంసించిందని రాజ్యసభ సభ్యులు, వైకాపా జాతీయ ప్రదాన కార్యదర్శి విజయసాయి రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్రంలో వాలంటీర్ల, సచివాలయాల వ్యవస్థ ద్వారా అవినీతికి తావులేకుండా పారదర్శకంగా పథకాలు అమలు జరుగుతోందని కేంద్ర బృందం క్షేత్రస్థాయిలో పరిశీలించి తెలిపిందని అన్నారు. అవినీతిలేకుండా, పారదర్శకంగా ఇంటివద్దనే పెన్సన్ అందజేత, కేంద్ర ప్రభుత్వ నగదు బదిలీకన్నా మెరుగైన విధానమని ప్రశంసించిందని అన్నారు. బృందం పలుచోట్ల లబ్ధిదారులను స్వయంగా కలుసుకుని వారి నుండి వివరాలు సేకరించిందని అన్నారు.

తమ ఉనికిని పూర్తిగా కోల్పోయినప్పటికీ ఇంకా తామున్నామని చాటుకునేందుకు వైజాగ్ వచ్చిన పప్పు నాయుడు (లోకేష్) ఉత్తరకుమార ప్రగల్బాలు పలుకుతున్నాడని, రోడ్లపై ప్రెస్ మీట్స్ పెట్టి సినిమా డైలాగ్స్ చెప్పినా ఏ ఒక్కరూ అటువైపు తిరిగి చూడటంలేదని అన్నారు.

తన పార్టీ పనైపోయిందని లోకేశంకి ఇప్పటికీ అర్ధం కావడం లేదని ఎద్దేవా చేసారు. పరువు నష్టం దావాలు వేయాలంటే లోకేష్ పై రోజుకు కనీసం పది దావాలైనా వేయాలని అన్నారు.

చెక్ లేంటి ఆస్తి రాసిచ్చినా లాక్కుందామని వాడిని అలాగే వాడుకుని వదిలేద్దామని తెదేపా రాష్ట్ర అద్యక్షుడు అచ్చెన్న నియోజకవర్గ స్థాయి నేతనే అన్నాడంటే టీడీపీలో పరిస్థితి ఏంటో అర్ధం చేస్కోవచ్చని అన్నారు. ఇది టీడీపీ పాత సిద్ధాంతమే అయినా అచ్చెన్న కొత్తగా చెప్పాడని, ఇక ఆ పార్టీలో ఉన్న నాయకులకు నా సానుభూతి తెలియజేస్తున్నానని. అన్నారు.

ఉక్రెయిన్ యుద్ధ పరిస్థితుల కారణంగా అక్కడ చదువుతున్న ఆంధ్రప్రదేశ్ విద్యార్థులను సురక్షితంగా దేశానికి రప్పించాలని విదేశాంగ శాఖ మంత్రి జైశంకర్ కు సీఎం జగన్ లేఖ రాసారని అన్నారు.

విద్యార్థులు వారి స్వస్థలాలకు చేరుకునేందుకు కేంద్ర ప్రభుత్వానికి అన్నివిధాలుగా సహకారం అందిస్తామని సిఎం లేఖలో పేర్కొన్నారని అన్నారు. తాత్కాలికంగా ఉక్రెయిన్ విడిచి వెళ్లాలని భారత రాయబార కార్యాలయం సలహా మేరకు వారికి సహాయం అందించడానికి విద్యార్థులతో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నామని ఎంపీ విజయసాయి రెడ్డి పేర్కొన్నారు.

# సకల సౌకర్యాలతో జగనన్న కాలనీలు

## డిప్యూటీ సీఎం ధర్మాన కృష్ణదాస్



నరసన్నపేట (విజయభాను న్యూస్) : ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుని నిర్మిస్తున్న జగనన్న కాలనీల్లో అన్ని మౌలిక సౌకర్యాలు కచ్చితంగా ఉండాలని డిప్యూటీ సీఎం ధర్మాన కృష్ణదాస్ స్పష్టం చేశారు. ఆయన గురువారం ఉదయం నరసన్నపేట మండలం జమ్ము వద్దగల జగనన్న కాలనీ లేఔట్ను పరిశీలించారు. నిర్మాణాలు జరుగుతున్న తీరుని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. నీటి సదుపాయం ఉంటే నిర్మాణాలు ఇంకా త్వరితగతిన జరుగుతాయని అందుకోసం గ్రామీణ నీటిసరఫరా విభాగం అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. వెంటనే ప్రణాళికలు రూపొందించి నీటి సరఫరాలో ఇబ్బందులు లేకుండా వాటిని మంజూరు చేయాలని ఆదేశించారు. విద్యుత్ సౌకర్యాన్ని కూడా వెంటనే ఏర్పాటు చేయాలని ట్రాన్స్కో అధికారులను ఆదేశించారు. ఎక్కడా నిధులు కొరత అనే సమస్య లేదని స్పష్టం చేశారు. ఇది సీఎం జగన్ ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పథకమని ఏమాత్రం కూడా అధికారులు అలసత్వం తో వ్యవహరించకూడదని కృష్ణదాస్ సూచించారు.ఈ కార్యక్రమంలో నరసన్నపేట ఎంపిపి ఆరంగి మురళీధర్, నరసన్నపేట సర్పంచ్ బి శంకర్, సుడా కార్పొరేషన్ ప్రతినిధి కోరాడ చంద్రభూషణ్ గుప్త, పొందర, కూరాకుల కార్పొరేషన్ చైర్పర్సన్ ప్రతినిధి రాజాపు అప్పన్న, దాలి నాయుడు, ఈవోపీఆర్డీ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

### ఓడరేవులు నౌకాయాన కేంద్రమంత్రికి గంగవరం పోర్టు కాలుష్య నివారణకు

# చర్యలు తీసుకోవాలని వినతి



గాజువాక : (విజయభాను న్యూస్) : విశాఖలో పోర్టుల పర్యటన ముగించుకుని తిరిగి వెళ్తున్న నౌకాయాన కేంద్రమంత్రి సరబానానంద సౌనోవాల్ కి గురువారం విశాఖ విమానాశ్రయంలో ఎమ్ఎల్సి పివిఎన్ మాధవ్ ఆద్వర్యంలో గాజువాక బీజేపీ కో ఆర్డినేటర్ కరణంరెడ్డి నరసింగరావు తదితర బీజేపీ నేతలు మంత్రిని కలిసి గంగవరం పోర్టు నుండి విలువడుతున్న కాలుష్యం వలన పడుతున్న ఇబ్బందుల పై చర్యలు తీసుకోవాలని కోరుతూ వినతిపత్రాన్ని అందజేశారు. భారీ వాహనాలు భారీ లోడ్ల తో వాహనాల రాకపోకల వలన చినగంట్యాడ జగ్ జంక్షన్ నుండి పాతకర్ణవానిపలెం వై జంక్షన్ వరకు దారంతా విపరీతమైన కాలుష్యం పెరిగిపోతుందని, చుట్టూ ఉన్న 6 గ్రామాల ప్రజలు అనారోగ్యంపాలై తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, గంగవరం నుండి వచ్చే వాహనాల దారి మళ్లించి, దారి పొడుగునా మొక్కలు వేయించి కాలుష్య నివారణకు చర్యలు తీసుకోవాలని కోరుతూ వినతి పత్రం ఇవ్వడం జరిగిందని కె ఎన్ ఆర్ తెలియజేసారు. ఈ కార్యక్రమంలో కొత్త గాజువాక మండల అధ్యక్షులు గుటూరు శంకర్ రావు, పెద గంట్యాడ మండల అధ్యక్షులు ముసలయ్య, రాష్ట్రకార్య వర్గ సభ్యురాలు జీలకర్ర భువనేశ్వరి, 71 వార్డు అధ్యక్షురాలు పుష్ప లత, రామస్వామి, రామునాయుడు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



*భారత దేశ సరిహద్దు ప్రాంతమైన జమ్మూకాశ్మీర్ రాష్ట్ర గవర్నర్ మనోజ్ సిన్హాను కలిసి విశాఖ శ్రీ శారదాపీఠం ఉత్తరాధికారి స్వాత్మానందేంద్ర సరస్వతీ స్వామి కాశ్మీర్ లో శారదా విశ్వవిద్యాలయ ఏర్పాటు చేయాలని కోరారు అదేవిధంగా విశాఖలో నెలకొనియున్న శ్రీ శారదా పీఠానికి రావాలని ఆహ్వానించారు.*

# సరికొత్త బెలెనో కొత్త వెర్షన్ కారును ఆవిష్కరించిన వరుణ్ నెక్సా




విశాఖసిటీ (విజయభాను న్యూస్): ప్రీమియం హ్యాచ్బ్యాక్ బాలెనోలో కొత్త వెర్షన్ను వరుణ్ నెక్సా, దసపల్లా హిల్స్ వద్ద ముఖ్య అతిథి డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ జి.సి.రాజారత్నం చేతుల మీదుగా ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. వరుణ్ గ్రూప్ ఛైర్మన్ ప్రభు కిషోర్, మేనేజింగ్ డైరెక్టర్ వరుణ్దేవ్ మరియు వరుణ్ మోటర్స్ డైరక్టర్ డి.కె.రాజు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ధరల శ్రేణి రూ.6.35-9.49 లక్షలు (ఎక్స్ షోరూం), మాన్యువల్ రకం మోడల్ ధరలు రూ.6.35 - 8.99 లక్షలు కాగా, ఆటోమేటిక్ వేరియంట్ ధరలు రూ.7.69 - 9.49 లక్షల శ్రేణిలో ఉన్నాయి. తదుపరి తరం కె.సీరిస్ 1.2 లీటర్ పెట్రోల్ ఇంజన్, స్టార్ట్-స్టాప్ టెక్నాలజీ, హెడ్స్ -అప్ డిస్ప్లే, 360 వ్యూ కెమెరా, కొత్త ఇన్ఫోటైన్మెంట్ సిస్టమ్, కనెక్టడ్ ఫీచర్లు, 6 ఎయిర్ బ్యాగులు, హిల్ హోల్డ్ అసిస్ట్, ఎలక్ట్రానిక్ స్టెబిలిటీ ప్రోగ్రాం (ఈఎస్పి) వంటి సదుపాయాలు ఉన్నాయి.

మాన్యువల్ వెర్షన్ కొత్త బెలెనో లీటరుకు 22.3 కి.మీ., ఆటోమేటిక్ వెర్షన్ 22.9 కి.మీ ఇంధన మైలేజ్ను అందిస్తుంది. ఈ కార్యక్రమంలో వరుణ్ నెక్సా బిజినెస్ హెడ్ శ్రీకాంత్, నెక్సా సిబ్బంది మరియు కష్టమర్లు పాల్గొన్నారు.

# వైభవోపేతంగా సింహాద్రి నాధుని స్వర్ణ పుష్పార్చన, గరుడసేవ



సింహాచలం : (విజయభాను న్యూస్) : శ్రీ శ్రీ శ్రీ వరాహలక్ష్మీనృసింహ స్వామి వారి ఆలయంలో స్వామి బంగారు సంపెంగలతో ప్రతి గురువారం ఆది వారం ఉదయం స్వామివారికి స్వర్ణపు ష్పార్చన భక్తులు ప్రతీ వారం పెద్ద సంఖ్యలో హాజరై స్వర్ణపుష్పార్చణ చేయించు కుంటుండగా సింహాచల క్షేత్రములో దేవస్థాన వేదపండితుల వేదమంత్రాల నాదస్వర మంగళ వాయిద్యాలతో శాస్త్రోక్తంగా పలు ఆర్జిత సేవలు వైభవంగా నిర్వహించారు అర్చకులు వేకువ జామున స్వామిని సుప్రభాత సేవతో మేల్కొలిపి ప్రాతఃకాల పూజలు సాంప్రదాయ బద్ధంగా నిర్వహించారు. శ్రీ దేవి భూదేవి సమేత శ్రీ గోవింద రాజు స్వామి వారిని సర్వాంగ సుందరంగా అలంకరించి ఆలయ కల్యాణ మండపములో వేదికపై అధీష్టింప జేసి వేద మంత్రాలు నాధ స్వర మంగళ వాయిద్యాల నడుమ శ్రీ స్వామి వారి స్వర్ణపుష్పార్చన, మరియు గురుడ సేవ వైభవంగా నిర్వహించారు. ప్రత్యక్షంగా మరియు పరోక్షంగా భక్తులు శ్రీ స్వామి వారి ఆర్జిత సేవలలో పాల్గొని తరించారు.

# సమస్యల పరిష్కారం కోసం గ్రీవెన్స్ నిర్వహించిన కె కె రాజు



సీతమ్మధార (విజయభాను న్యూస్) : విశాఖ ఉత్తర నియోజకవర్గంలో ప్రజల సమస్యలు పరిష్కరించే దిశగా విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త,రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు గురువారం గ్రీవెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గం నుండి పలువురు కార్యాలయంకు విచ్చేసి తమ సమస్యలను కె కె రాజు కి స్వయంగా విన్నవించారు.వారి వద్ద నుండి సంబంధిత వినతి పత్రాలు, దరఖాస్తులు తీసుకుని అధికారులతో మాట్లాడి కొన్ని వెంటనే పరిష్కరించారు. మరికొన్ని సంబంధిత అధికారులకు రిఫర్ చేసి త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మహమ్మద్ ఫార్కికి, షేక్ జుబైర్, సుశీల, రాఘవలు, జగజీవన్,తదితరులు పాల్గొన్నారు.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS .,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com